# సివిల్ అప్పీలు నంబరు.7300/2022

## హెడ్ నోట్

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వాణిజ్య బ్యాంకులు మరియు సెలెక్ట్ ఎఫ్.ఐ.ల ద్వారా మోసాల వర్గీకరణ మరియు రిపోర్టింగ్ – రుణదాత బ్యాంకులు రుణగ్రహీతల ఖాతాలను మోసపూరితమైనవిగా వర్గీకరించే ముందు వారికి విన్నవించే అవకాశం ఇవ్వాలి — ఖాతాలను మోసపూరిత ఖాతాలుగా వర్గీకరించడంపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన సర్కులర్ లో 'ఆడి ఆల్టేరమ్ పార్టెమ్' సూత్రాలను తప్పనిసరిగా చదవాలి – కాసా సువాలో నెమో జూడెక్స్ , ఏ వ్యక్తి వారి స్వంత విషయంలో న్యాయమూర్తిగా ఉండరాదు – ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ , అడ్మినిస్ట్రేటివ్, జ్యుడీషియల్ లేదా క్యాసి –జ్యుడీషియల్ చర్య ద్వారా ప్రభావితమైన వ్యక్తి నిర్ణయం తీసుకునే ముందు విన్నవించుకునే అవకాశం ఆ వ్యక్తికి ఇవ్వాలి – రుణదాతలకు సంబంధించిన కాపీని ఆడిట్ చేసిన బ్యాంకులు మరియు మోసపూరితమైనవిగా వర్గీకరించే ముందు ప్రాతినిథ్యాన్ని సమర్పించడానికి వారికి సహేతుకమైన వసతి కల్పించాలి – ఖాతాను మోసపూరితమని వర్గీకరించే నిర్ణయం సహేతుకమైన ఆర్డర్ ద్వారా తీసుకోవడం తప్పని సరి అత్యున్నత న్యాయస్థానం డి.వై. చంద్రచూడ్ మరియు హిమా కోహ్లీ.

ప్రచురణార్థమైన

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము
సివిలు అప్పీలు అధికార పరిధి
సివిలు అప్పీలు నెం.7300/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు ....అప్పీలుదారులు

వర్సెస్
రాజేష్ అగర్వాల్ మరియు ఇతరులు .... ప్రతివాదులు

సహితంగా
సివిలు అప్పీలు నెం.7301/2022
సహితంగా
సివిలు అప్పీలు నెం.7302/2022
సహితంగా
సివిలు అప్పీలు నెం.7303/2022
సహితంగా
సివిలు అప్పీలు నెం.7304/2022
సహితంగా
సివిలు అప్పీలు నెం.7305/2022
సహితంగా
సివిలు అప్పీలు నెం.7306/2022
సహితంగా
సివిలు అప్పీలు నెం.7307/2022
సహితంగా
సివిలు అప్పీలు నెం.138/2022

## తీర్పు

### డాక్టర్ ధనంజయ వై. చంద్ర చూడ్ ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)

ఎ.నేపథ్య.....................................................................................3
బి.వాస్తవిక అంశాలు .......................................................................3
సి.ప్రతిపాదనలు ...............................................................................13
డి.విశ్లేషణ .......................................................................................18
డి.1 నిర్మాణ క్రమం లక్ష్యం ...............................................................18
డి.2 ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ ................................................................30
డి.3 ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ వలన సూచిత మినహాయింపు ఏమీ లేదు ...................47
డి.4 రాజ్యాంగ చెల్లుబాటుకు ఆక్షేపణ ....................................................58
ఇ.నిర్ణయం .......................................................................................74

### ఎ.కేసు నేపథ్యం ఇదీ

1. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్.బి.ఐ)ద్వారా జారీ చేయబడిన ఎంపిక చేసిన ఎఫ్.ఐ.ల ద్వారా మోసాల వర్గీకరణ మరియు రిపోర్టింగ్ (మోసాలపై మాస్టర్ డైరెషన్స్) ఆదేశాలు 2016కు సవాలు చేయడం వల్ల ప్రస్తుత సివిల్ అప్పీళ్లు ఉత్పన్నమయ్యాయి , రుణగ్రహీతలు తమ ఖాతాలను మోసపూరితమైనవిగా వర్గీకరించే ముందు వారి వాదనలు వినే అవకాశం లేదని ప్రధానంగా ఈ ఆదేశాలను వివిధ హైకోర్టులలో సవాలు చేశారు. తెలంగాణ హైకోర్టు ఆక్షేపిత తీర్పు (రిట్ పిటిషన్ నంబరు.19102/2019)లో సహజ న్యాయ సూత్రాలను మోసాలపై ప్రధాన ఆదేశాలలోని నిబంధనలలో తప్పక చదవాలని నిర్ధారించింది. ఈ సివిల్ అప్పీళ్లు ద్వారా ఆర్.బి.ఐ. మరియు రుణదాత బ్యాంకులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించాయి.

2. ఈ నేపథ్యంలో సహజ న్యాయ సూత్రాలను మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలోని నిబంధనలలో చదవాలా వద్దా అని కోర్టు పరిశీలించాల్సి ఉంటుంది. అనుసరించాల్సిన కారణాల దృష్ట్యా , సహజ న్యాయ సూత్రాలు , ముఖ్యంగా ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ యొక్క నియమం, నిర్హేతుకమైన తప్పిదం నుంచి రక్షింపబడేందుకు మోసాలపై మాస్టర్ డైరెక్షనులలో తప్పనిసరిగా చదవాలని మేము భావిస్తున్నాము. ఒక ఖాతాను మోస పూరితంగా వర్గీకరించడం రుణగ్రహీతకు తీవ్రమైన వ్యవహార పరిణామాలకు దారి తీస్తుంది కాబట్టి ,

సహజ న్యాయ సూత్రాలను పాటించాల్సిన అవసరాన్ని వాటిని చదవడం ద్వారా ఆదేశాలను సహేతుమకమైనవిగా భావించాలి.

**బి.వాస్తవిక అంశాలు**

## I. 2021 యొక్క ఎల్.పి.(సి) నం.3931/2021 యొక్క ఎల్.పి.(సి) నం.4922/ 2021 ఎల్.పి. (సి) నం.5056/2021

3. బి.ఎస్. లిమిటెడ్ అనేది కరెంటు సరఫరా మరియు పంపిణీ , నిష్క్రియాత్మక టెలికాం మౌలిక సదుపాయాలు పునరుద్ధరణీయ శక్తి మరియు ఖనిజ సంపద వ్యాపారంలో నిమగ్నమైన సంస్థ. వివిధ బ్యాంకుల నుండి మొత్తం రూ.1406కోట్ల వరకు రుణాలు పొందింది. రుణదాత బ్యాంకులకు చెల్లింపు బాధ్యతలను నెరవేర్చడంలో కంపెనీ విఫలమైంది, తద్వారా రుణ సదుపాయాలను తిరిగి చెల్లించడంలో ఉపేక్షించింది. మోసాలపై మాస్టర్ డైరెక్షన్ లకు అనుగుణంగా, అన్ని రుణదాత బ్యాంకులు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రధాన బ్యాంకుగా జాయింట్ లెండర్స్ ఫోరమును ("జె.ఎల్.ఎఫ్") ఏర్పాటు చేశాయి.

4. కంపెనీ ఆస్తులను 29-08-2016 తేదిన అనిర్వహ (నాన్- ఫెర్మారింగ్ అసెట్స్ ) (ఎన్.పి.ఏ) ఆస్తులుగా జె.ఎల్.ఎఫ్. ప్రకటించింది. రుణదాత బ్యాంకులు సస్టైనబుల్ స్ట్రక్చరింగ్ ఆఫ్ అసెట్స్ స్కీమ్ (ఎస్.4ఏ స్కీమ్)ను అనుసరించాలని నిర్ణయించాయి మరియు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక మరియు టెక్నో ఎకనామిక్ వయబిలిటీ ("టి ఈవీ") అధ్యయాన్ని 2016 జులై 11న జరిగిన దాని సమావేశంలో సూచించాయి. ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక ముగింపుల ఆధారంగా, ఎటువంటి అవకతవకలు జరగలేదని పేర్కొంటూ జె.ఎల్.ఎఫ్. ఈ సమస్యను మూసివేసింది. అయినప్పటికీ, TEV అధ్యయనం ఆధారంగా ఎస్.4ఎ పథకానికి కంపెనీకి అర్హత లేదని నిర్ధారించబడింది మరియు దాని ఖాతాను క్రమబద్ధీకరించడానికి ప్రత్యమ్నాయ ప్రణాళికను సమర్పించమని అభ్యర్ధించింది. ఇంతలో , రుణదాత బ్యాంకుల్లో ఒకటైన ఐడి ాబిఐ బ్యాంక్ కంపెనీ ఖాతాను రెడ్ ఫ్లాగ్ చేసింది. అదనంగా , దివాలాస్మృతి (ఇన్సాల్వేన్సీ, బ్యాంక్రప్టసీ కోడ్) 2016 కింద కంపెనీ పైన ప్రొసీడింగులు కూడా ఆరంభించబడ్డాయి. 2019 ఫిబ్రవరి 15న , మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలోని జెఎల్.ఎఫ్. క్లాజ్ 2.2.1(జి)ను పేర్కొనడం ద్వారా కంపెనీ ఖాతాను మోసపూరితమైనదిగా ప్రకటించింది. తదనంతరం ఫాడ్ ఐడెంటిఫికేషన్ కమిటీ (ఎఫ్.ఐ.సీ) కంపెనీ ఖాతాను మోసపూరితంగా గుర్తిస్తూ 2019 జులై 31న ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 2019 ఫిబ్రవరి 15 నాటి JLF

నిర్ణయం మరియు నాటి ఎఫ్.ఐ.సి. తీర్మానం రెండిటినీ సవాలు చేస్తూ కంపెనీ తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది.

5. 2020 డిసెంబర్ 10 నాటి తీర్పు ద్వారా , హైకోర్టులోని ద్విసభ్య ధర్మాసనం ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ సూత్రాన్ని మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలలోని 8 , 9 , 4 , మరియు 8 , 9 , 5 క్లాజులలో తప్పనిసరిగా చదవాలని పేర్కొంటూ రిట్ పిటిషన్ ను అనుమతించింది , రుణదాత బ్యాంకులకు హైకోర్టు ఇంకా ఆదేశించింది. (i) ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక కాపీని సమర్పించిన తరువాత రుణగ్రహీతలకు విచారణకు అవకాశం ఇవ్వడం మరియు ( ii)రుణగ్రహీత వారి ఖాతాను మోసపూరితమని వర్గీకరించే ముందు వ్యక్తిగత విచారణకు అవకాశం కల్పించడం. హైకోర్టు తీర్పును ఎస్.ఎల్.పి.(సి)నంబరు.3931/2021లో సవాలు చేశారు. ఏప్రిల్ 15న , ఈ కోర్టు నోటీసు జారీ చేస్తూ , తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను ఈ క్రింది విధంగా పాక్షికంగా నిలిపి వేసింది:

> "ఇంతలో జాయింట్ లెండర్స్ మీటింగ్ ఆమోదించిన 15-02-2019 నాటి మినిట్స్/ఆర్డర్ పై చర్య తీసుకోకూడదు. వ్యక్తిగత విచారణ జరపాలని హైకోర్టు సూచించినంత వరకు నిలిపివేయబడింది."

**II.ఎస్.ఎల్.పి.(సి)నం.762/2022, ఎస్.ఎల్.పి.(సి)నం.873/2022 మరియు ఎస్.ఎల్.పి.(సి)నం. 1514/2022.**

6. అప్పీలుదారు తెలంగాణ రాష్ట్రంలో ఎడిబుల్ ఆయిల్స్ , ఫ్యాట్స్ , రైస్ మరియు సెమోలినా ఉత్పత్తుల నిర్వహణలో నిమగ్నమైన సంస్థ.2003 నుండి 2015 వరకు , అప్పీలుదారు ఆంధ్ర బ్యాంక్ (ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయబడింది) నేతృత్వంలోని బ్యాంకుల సహ వ్యవస్థ (కన్సార్టియం) నుండి రూ.675 కోట్లమేర రుణ సౌకర్యాలు పొందారు. అప్పీలుదారుని 2018 మార్చి 31 నుండి అమలులోకి వచ్చే విధంగా 2018 మే 14న ఎన్.పి.ఏ.గా ప్రకటించారు. ఆ తరువాత , జె.ఎల్.ఎఫ్. సమావేశంలో రుణదాతల సహ వ్యవస్థ (కన్సార్టియం) 2019 మార్చి 31 వరకు అప్పీలుదారుని న్యాయ సంబంధి (ఫోరెన్సిక్) ఆడిట్ నిర్వహించాలని నిర్ణయించింది. అప్పీలుదారు ఆడిట్ ప్రక్రియలో పాల్గొని , ఆడిటర్ కు అవసరమైన మొత్తం సమాచారాన్ని ఎప్పటికప్పుడు సమర్పించారు. అయితే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వపు ఆంధ్రా

బ్యాంక్) తన ఖాతాను మోసపూరితమైనదిగా ప్రకటించినట్లుగా 2019 సెప్టెంబరులో అప్పీలుదారు తెలుసుకున్నారు. ఆ వర్గీకరణపై వేదన పొందిన అప్పీలుదారు తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కోర్టులో ఎస్.ఎస్.పి.(సి) నంబరు.3931/2021 పెండింగులో ఉన్నందున సహజ న్యాయం మరియు నిష్పాక్షిక వ్యవహార సూత్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు హైకోర్టు నిరాకరించింది. 22 డిసెంబర్ 2021 నాటి తీర్పు ప్రకారం హైకోర్టు రిట్ పిటిషన్లను కొట్టివేసింది. ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికలో అప్పీలుదారుకు వ్యతిరేకంగా ప్రతికూల ఫలితాలు ఉన్నందున అప్పీలుదారు ఖాతా మోసపూరితమని సరిగ్గానే వర్గీకరించబడిందని కోర్టు అభిప్రాయ పడింది.

7. 24 జనవరి 2022న , ఈ కోర్టు , ఎస్.ఎల్.సి.నంబరు.762/2022 నోటీసు జారీ చేస్తూ, ప్రస్తుతానికి ఈ విషయాన్ని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ("సిబిఐ")కు నివేదించరాదని ఆదేశించింది 28 మార్చి 2 022న, ఈ కోర్టు ఎస్.ఎల్.పి.(సి) నం.873/2022 ఎస్.ఎల్.పి.(సి)నం.1514/2022లో ఇదే విధమైన మధ్యంతర ఉత్తర్వును జారీ చేసింది.

### III. ఎస్.ఎల్.పి.(సి) నం.2980/2022.

8. అప్పీలుదారు గోల్డెన్ జూబ్లీ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("జి .జె.హెచ్.పి.ఎల్") యొక్క ప్రమోటర్ మరియు డైరెక్టర్ హైదరాబాదులో ఒక హోటల్ నిర్మాణం మరియు అభివృద్ధి కోసం జి.జె.హెచ్.పి.ఎల్ ప్రతివాదుల బ్యాంకుల నుండి ఆర్థిక సహాయం పొందింది. ప్రతివాదుల బ్యాంకులకు రుణాలను చెల్లించలేకపోవడంతో జిజెహెచ్‌పిఎల్ ఖాతాను 31 డిసెంబర్ 2015 తేది నుండి ఎన్.పి.ఏగా ప్రకటించబడింది. 2016 ఏప్రిల్ 21న జరిగిన సమావేశంలో , అప్పీలుదారు సంస్థపై ప్రత్యేక ఆడిట్ ను నిర్వహించాలని జె.ఎల్.ఎఫ్. జె.ఎల్.ఎఫ్ నిర్ణయించింది. ఆ తరువాత , అప్పీలుదారు జె.ఎల్.ఎఫ్. మధ్యన వరుస సమావేశాలలో పాల్గొన్నాడు మరియు ఆడిట్ నివేదిక తయారీ సమయంలో న్యాయ సంబంధి (ఫోరెన్సిక్) ఆడిటర్ ని సంప్రదించాడు న్యాయ సంబంధి (ఫ్రోరెన్సిక్) ఆడిట్ నివేదికలోని పరిశీలనల ఆధారంగా బ్యాంక్ ఆఫ్ బరోడా 3 మే 2019న అప్పీలుదారు ఖాతాను రెడ్ ఫ్లాగ్ గా సూచించింది. అప్పీలుదారు ఖాతా 14 ఆగస్టు 2019న మోసపూరితంగా వర్గీకరించబడింది. సిబిఐలో కూడా క్రిమినల్ ఫిర్యాదు నమోదైంది. అప్పీలుదారు 2021లో ఎఫ్ఐఆర్ కాపీని

అందుకున్నప్పుడు వారి ఖాతా మోసపూరితమైనదిగా వర్గీకరించబడిన విషయం తెలుసుకున్నారు. మోసాలపై మాస్టర్ డైరెక్షన్ల చెల్లుబాటును సవాలు చేస్తూ అప్పీలుదారు తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. 2021 డిసెంబర్ 31 నాటి తీర్పు ద్వారా, పెండింగులో ఉన్నందున వ్యక్తిగత విచారణ సమస్యపై అప్పీలుదారుకు ఎటువంటి ఉపశమనం కల్పించలేమని పేర్కొంది న్యాయసంబంధి (ఫోరెన్సిక్) ఆడిట్ నివేదికలోని ప్రతికూల ఫలితాల దృష్ట్యా అప్పీలుదారు ఖాతా మోసపూరితమైనదిగా వర్గీకరించబడిందని హైకోర్టు పేర్కొంది.

## IV. రిట్ పిటిషన్ (సి) నం.138/2022 మరియు ఎల్.పి.(సి) నం.3388/2022

9. అప్పీలుదారు మెస్సర్స్ విమల్ ఆయిల్ అండ్ ఫుడ్స్ లిమిటెడ్ అనే కంపెనీ డైరెక్టర్లలో ఒకరు. ఈ కంపెనీ కొంత కాలంగా వివిధ ఆర్థిక సంస్థల నుండి రుణ సౌకర్యాలను పొందింది. 2015లో, ప్రతివాది బ్యాంకు ఆడిటర్ కంపెనీ ఖాతాలలో కొన్ని అవకతవకలను రెడ్ ఫ్లాగ్ చేశారు. ప్రత్యేక ఆడిట్ ఆధారంగా , ప్రతివాది బ్యాంకు 30 సెప్టెంబర్ 2015న కంపెనీ ఖాతాను ఎన్.పి.ఏ.గా ప్రకటించింది. ఆ తరువాత , 2016 జూలై 05న , కంపెనీ ఖాతాను ప్రతివాది బ్యాంకు సంకట చిహ్నంగా మార్చారు. ఇంతలో , 19 డిసెంబర్ 2017న కంపెనీకి వ్యతిరేకంగా కార్పోరేట్ ఇన్ సాల్వేన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ (సిఐఆర్.పీ) ప్రారంభించబడింది మరియు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా అప్పీలుదారుని సస్పెన్షన్ చేశారు. తర్వాత , జె.ఎల్.ఎఫ్. సమావేశాలకు హాజరు కావడానికి అప్పీలు దారుని అహ్వానించలేదు. ప్రతివాది బ్యాంకు తమ ఖాతాను మోసపూరిత ంగా 21 ఫిబ్రవరి 2018న ఎటువంటి సమాచారం లేకుండా వర్గీకరించారని అప్పీలుదారుకు తెలిసింది. ఇంకా, ప్రతివాది బ్యాంకు సిబిఐకి రాసిన లేఖ ఆధారంగా, అప్పీలుదారుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది. ఎఫ్ఐఆర్ ను అనుసరించి వారి నివాస ప్రాంగణంలో సోదాలు నిర్వహించినప్పుడు మాత్రమే తమ ఖాతాను మోసంగా వర్గీకరించడడం, ఎఫ్ఐఆర్ నమోదు చేయడం గురించి తమకు అవగాహన వచ్చిందని అప్పీలుదారు ఆరోపించారు. ప్రతివాది బ్యాంకు చర్యలను సవాలు చేస్తూ అప్పీలుదారు స్పెషల్ సివిల్ అప్లికేషన్ ను దాఖలు చేశారు , దానిని గుజరాత్ హైకోర్టు సింగిల్ జడ్జి తోసిపుచ్చారు. ద్విసభ్య ధర్మాసనం 23 డిసెంబర్ 2021 నాటి తీర్పు ద్వారా ప్రతివాది బ్యాంకుకు నివేదించేందుకు అప్పీలుదారుని అనుమతిస్తూ , వ్యక్తిగత విచారణను అనుమతించడానికి ప్రతివాది బ్యాంకును అభ్యర్థనను నిరాకరిస్తూ లెటర్స్ పేటెంట్ అప్పీలును పాక్షికంగా అనుమతించింది. అప్పీలుదారు /పిటిషనర్ మోసాలపై మాస్టర్ డైరెక్షన్ ల చెల్లుబాటును సవాలు చేయడం ద్వారా ఈ కోర్టు యొక్క రిట్ అధికార పరిధిని కూడా వేడుకొన్నారు.

## సి. ప్రతిపాదనలు

10. రుణగ్రహీతల తరపున, సీనియర్ న్యాయవాదులు డాక్టర్ అభిషేక్ మను సింఘ్వి, మిస్టర్ రంజిత్ కుమార్ , మిస్టర్ ధృవ్ మోహతా , మిస్టర్ అరుణాభ్ చౌదరి , మిస్టర్ నవీన్ పహ్వా , మరియు న్యాయవాది మిస్టర్ సూరజ్ ప్రకాష్ , వాదనలను విన్నాము. మోసాలపై మాస్టర్ డైరెక్షన్స్ కింద ఒక ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించే విధానం చట్టవిరుద్ధమైనదని న్యాయవాది నివేదించారు, ఎందుకంటే:

(ఎ) మోసాలపై మాస్టర్ డైరెక్షన్ లలోని 8 , 9, 4, మరియు 8 , 9, 5, క్లాజుల కింద రుణాలు తీసుకున్న కంపెనీకి లేదా దాని ప్రమోటర్లకు మరియు పూర్తి సమయం డైరెక్టర్లతో సహా డైరెక్టర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వలేదు ప్రతివాదం సమర్పించడానికి వారికి అవకాశం ఇవ్వలేదు మరియు తుది నిర్ణయం యొక్క కాపీని కూడా వారికి సమాకూర్చలేదు.

(బి) మోసాలపై మాస్టర్ కింద రుణగ్రహీత యొక్క బ్యాంకు ఖాతాలను మోసాలుగా వర్గీకరించడం తీవ్రమైన సాంఘిక పర్యవసానల వైఖరి కారణ భూతమవుతుంది. మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలోని క్లాజ్ 8.12 క్రింద శిక్షా సంబంధి నిబంధనలు ప్రమోటర్లు , డైరెక్టర్లు మరియు ఇతర పూర్తికాల డైరెక్టర్లకు కూడా వర్తిస్తాయి. ఒకసారి ఒక బ్యాంకు ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించబడి తర్వాత , అది సిబిఐకి ఫిర్యాదు దాఖలు చేయడం , మరియు సంస్థాగత ద్రవ్య సహాయం చేయకుండా ప్రమోటర్లు మరియు డైరెక్టర్లను అడ్డగించడం వంటివి మోసాలపై మాస్టర్ డైరెక్షన్ ల ప్రకారం గణనీయమైన పర్యవసానాలకు కారణమవుతుంది. ఒక ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించే బ్యాంకులు , రుణగ్రహీత పైన అపనింద వేయడం మరియు వారిని బ్లాక్ లిస్ట్ లో పెట్టడంతో సమానం, ఇది వారి ఖ్యాతిని ప్రభావితం చేస్తుంది. అందువల్ల, ఒక ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించి నందు వల్ల సంబంధిత వ్యక్తుల ప్రాథమిక హక్కులపై ప్రత్యక్ష ప్రభావం ఉంటుంది.

(సి) మోసాలపై మాస్టర్ డైరెక్షన్లు భారత రాజ్యాంగంలోని 14 , 19 మరియు 21 ఆర్టికల్ ఉల్లంఘించాయి, ఎందుకంటే అవి ఒక కంపెనీని మరియు దాని ప్రమోటర్లను మరియు డైరెక్టర్లను షోకాజ్ నోటీసు లేదా వినిపించే అవకాశం కూడా ఇవ్వకుండా లేదా ఐదేళ్ల పాటు ఆర్థిక మరియు క్రెడిట్ మార్కెట్లను ద్రవ్య సహాయం చేయకుండా నిషేధిస్తాయి.

(డి) వ్యక్తిగత విచారణ కాకుండా ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ సూత్రానికి ఇతర దశలు ఉన్నాయి. మోసాలపై మాస్టర్ డైరెక్షను ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ యొక్క ఇతర దశలలోని ఆరోపణలపై

నోటీసు మరియు సేకరించిన సాక్ష్యము, ప్రతిపాదిత జరిమానా నోటీసు వంటి ఇతర అంశాలు మంచిగా నిలబడజాలవు. మోసాలపై మాస్టర్ డైరెక్షన్ల కింద నిర్ధేశించిన విధానం ప్రకారం , ఒక కంపెనీ లేదా దాని ప్రమోటర్లు మరియు డైరెక్టర్లు తమను మోసాలుగా వర్గీకరించారని మరియు తమపై జరిమానా విధించబడిందని కూడా వారికి తెలియజేయబడదు.

(ఇ) ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక అందిన తర్వాత మరియు రుణగ్రహీత ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించాలా లేదా అని నిర్ణయించే ముందు తన వాదనను వినిపించే అధికారం రుణగ్రహీతకు ఉందా లేదా అనే దానిపై మోసాలపై మాస్టర్ డైరెక్షన్లు మౌనంగా ఉన్నాయి. అప్పటి నుండి ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించే నిర్ణయం గణనీయమైన సాంఘిక పర్యవసానాల వైఖరికి కారణమవుతుంది. సహజ న్యాయ సూత్రాలను మోసాలపై మాస్టర్ డైరెక్షన్ లలో చదవాలి.

(ఎఫ్) మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలోని క్లాజ్ 8.12.5 తృతీయ పక్షాలకు విచారణావకాశాన్ని కల్పించాలని స్పష్టంగా నిర్దేశిస్తోంది. ఈ ఆదేశాలు స్పష్టంగా నిర్హేతుకంగా ఉన్నాయి , ఎందుకంటే ఒక వైపు అవి తృతీయ పక్షాలకు విచారణావకాశాన్ని కల్పిస్తుంటే మరో ప్రక్క రుణగ్రహీతలకు అలాంటి అవకాశం నిరాకరించబడుతోంది.

(జి) మోసాలపై మాస్టర్ డైరెక్షన్స్ యొక్క ఉద్దేశ్యం మరియు లక్ష్యం మోసాన్ని త్వరితగతిని గుర్తించడం మరియు చట్టాన్ని అమలు జరిపే సంస్థలకు నివేదించడం అయినప్పటికీ , ఎటువంటి అవసరాలు సహజ న్యాయసూత్రాల వర్తింపును మినహాయించడానికి సరైన కారణాలు కావు.

(హెచ్) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వర్సెస్ జా డెవలపర్స్ [(2019)6 యస్.సి.సి.787 ] కేసులో రుణగ్రహీతను ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా ప్రకటించే ప్రయోజనాల కోసం సహజ న్యాయం యొక్క అవశ్యకతలో చదవబడింది. జా డెవలపర్స్ (పైన పేర్కొనబడినది) కేసులో పేర్కొన్న సూత్రాలు ప్రస్తుత విషయాలకు పూర్తిగా వర్తిస్తాయి.

(ఐ) ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక తయారీ సమయంలో రుణగ్రహీత పాల్గొనడం అనేది మోసాలపై మాస్టర్ డైరెక్షన్స్ కింద సహజ న్యాయ సూత్రాల అవసరాన్ని నెరవేర్చదు. ఆ ఆదేశాలు ఏర్పాటు సమయంలో రుణగ్రహీత నుండి పాల్గొనడం లేదా ఉత్పదకాలను ఆ ఆదేశాలు స్పష్టంగా అందిచవు , అయితే కొన్ని సందర్భాల్లో , రుణగ్రహీత ఫోరెన్సిక్ ఆడిట్ ప్రక్రియ నుండి పూర్తిగా మినహాయించబడే అవకాశానికి దారితీస్తుంది.

11. ఆర్.బి.ఐ., మరియు రుణదాత బ్యాంకుల తరపున , భారత దేశ సొలిసిటర్ జనరల్ మిస్టర్ తుషార్ మెహాతా, సీనియర్ న్యాయవాది మిస్టర్ గోపాల్ జైన్, మరియు న్యాయవాదులు మిస్టర్ శ్రీ రమేష్ బాబు ఎం.ఆర్. మరియు మిస్టర్ జి.ఎన్.రెడ్డి వాదనలు విన్నాము. సహజ న్యాయ సూత్రాల ఉల్లంఘన ఆధారంగా రుణ ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించడాన్ని సవాలు చేయడం ఈ క్రింది కారణాల వల్ల అర్హత లేనిదని న్యాయవాది నివేదించారు:

ఎ. పెరుగుతున్న మోసాల నుండి డిపాజిటర్లు మరియు బ్యాంకుల ప్రయోజనాలను కాపాడటానికి మోసాలపై మాస్టర్ డైరెక్షన్లు అవసరం అయ్యాయి. మోసపూరిత రుణగ్రహీతలు న్యాయంగా ఉండేలాగా మరియు బ్యాంకులకు జరిగిన నష్టాన్ని తగ్గించడానికి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకునేందుకు తగిన అధికారం ఆర్.బి.ఐ.కి ఉంది. అందువల్ల , మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలోని క్లాజులు వాటి ఉద్దేశ్యం మరియు లక్ష్యం నేపథ్యంలో అనగా సకాలంలో గుర్తించడం మరియు సమాచారాన్ని వ్యాపింప జేయడం మరియు మోసం గురించి తెలియజేడమనే అర్థం చెప్పుకోవాలి.

బి. మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలోని నిబంధనలను ఈ క్రింది స్థాయిలను దృష్టిలో ఉంచుకొని అన్వయించుకోవాలి (i) న్యాయ ( ii) బాధిత పక్షాల పట్ల నిష్పక్షపాతం (iii) న్యాయబద్ధత మరియు ( iv) కీడు మరియు బాగుపరిచే చర్యలకు మధ్య నిష్పత్తి మోసాలపై మాస్టర్ డైరెక్షన్లు ఆర్థికపరమైన విధానపరమైన నిర్ణయాలుగా పరిగణనలోకి తీసుకుంటూ ఈ కోర్టు దాని నిబంధనలను అన్వయించేటప్పుడు ఎక్కువ ఉదారత కనబరచాలి.

(సి) మోసాలపై మాస్టర్ డైరెక్షన్లల క్రింద ఒక ఖాతాను మోస పూరితమైనదిగా వర్గీకరించే విధానం నిరంకుశమైనది కాదు. న్యాయం అమలు చేసే సంస్థలకు ఈ విషయాన్ని నివేదించడానికి మాత్రమే వర్గీకరణ జరుగుతుంది. బ్యాంకు ఖాతాలలో మోసపూరిత కార్య కలాపములు గుర్తించడానికి మరియు దర్యాప్తు చేయడానికి బ్యాంకులు ఇప్పటికే నిర్మాత్మక సంస్థాగత ఏర్పాటును కలిగి ఉన్నాయి. బ్యాంకులు న్యాయం అమలు చేసే సంస్థల ముందు ఫిర్యాదులను దాఖలు చేస్తాయి.

మోసంపై అంతిమ నిర్ణయం సమర్థ న్యాయస్థానం ద్వారా చెప్ప బడుతుంది.

(డి) నేర విచారణ సంబంధి ప్రతిపాదన దశలో సహజ న్యాయ సూత్రాల నిబంధనలు వర్తించవు. మోసపూరిత ఖాతాల విషయంలో రుణదాత బ్యాంకు నష్టపోయిన పార్టీ కావడంతో మోసపూరిత రుణగ్రహీతకు వినిపించే అవకాశం ఇవ్వకుండా నేరాన్ని న్యాయం అమలు చేసే సంస్థలకు నివేదించే హక్కు దీనికి ఉంది. మోసపూరిత రుణగ్రహీతలకు షోకాజ్ నోటీసు ఇవ్వడం ద్వారా వారిని ముందు గానే హెచ్చరించినట్లైతే న్యాయం అమలు చేసే సంస్థల దర్యాప్తుకు ఆటంకం కలిగించవచ్చు.

ఇ. మోసపూరిత రుణగ్రహీతలను బ్యాంకు ఆర్థిక ప్రయోజనాలను పొందకుండా నిరోధించడం అనేది ఒక నివారణ చర్య , ఇది లేకుంటే మోసాలపై మాస్టర్ డైరెక్షన్లు పనికిరానివిగా మారతాయి. మోసపూరిత రుణగ్రహీత ఇతర బ్యాంకుల్లో మోసాలు చెయకుండా నిరోధించడానికి ఇటువంటి ఏర్పాటు అవసరం.

ఎఫ్. సత్వర చర్య తీసుకోవడానికి ఆటంకం కలిగిస్తే నోటీసు లేదా మందస్తు విచారణ తప్పించబడవచ్చు. ఇంకా , అన్ని కేసులలోనూ వ్యక్తిగత విచారణ జరగాలి అనేది విడవగూడని నియమం కాదు.

జి. ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై మాస్టర్ సర్క్యులర్ (మాస్టర్ సర్క్యులర్ ఆన్ విత్ ఫుల్ డీఫాల్టర్స్ , 2015) కింద రుణగ్రహీతను ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా వర్గీకరించే ప్రక్రియ మాస్టర్ డైరెక్షన్స్ ఆన్ ఫ్రాడ్స్ కింద ఖాతాను మోసపూరితంగా వర్గీకరించే ప్రక్రియకు గణనీయంగా భిన్నంగా ఉంటుంది. అందువల్ల, జా డెవలపర్స్ (పైన పేర్కొనబడినది) కేసులో ఈ కోర్టు నిర్ణయం ప్రస్తుత అప్పీలులోని వాస్తవాలకు వర్తించదు.

**డి. విశ్లేషణ**

**డి.1 నిర్మాణ క్రమ లక్ష్యం**

12. ఆర్.బి.ఐ. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం , 1934 సెక్షన్ 3 కింద ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన సంస్థ. కేంద్ర ప్రభుత్వం నుండి కరెన్సీ నిర్వహణను స్వాధీనం చేసుకోవడం, బ్యాంకు నోట్ల జారీని నియత్రించడం , ద్రవ్య స్థిరాత్వాన్ని భద్రపరిచే ఉద్దేశ్యంతో నిల్వలను ఉంచడం మరియు భారతదేశ కరెన్సీ మరియు క్రెడిట్ వ్యవస్థను నిర్వహించడం కోసం ఆర్.బి.ఐ.ని ఏర్పాటు చేశారు. బ్యాంకింగ్ నియంత్రణ చట్టము , 1949లోని నిబంధనలును నిర్వహించే చట్టబద్ధమైన బాధ్యతను ఆర్‌బిఐకి అప్పగించబడింది ( "బి ఆర్ చట్టము") బిఆర్ చట్టం బ్యాంకింగ్ కంపెనీలకు సంబంధించి లైసెన్సులు మంజూరు చేయడం, తనిఖీలు నిర్వహించడం , ఆదేశాలు ఇవ్వడం వంటి వివిధ అధికారాలను ఆర్‌బిఐకి ఇస్తుంది.

13. బిఆర్ చట్టంలోని సెక్షన్ 35 ఎ బ్యాంకింగ్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేయడానికి ఆర్బిఐకి అధికారం ఇస్తుంది. ఇటువంటి ఆదేశాలు చట్టబద్ధమైనవి. సెక్షన్ 35ఎ క్రింద ఇవ్వబడింది:

**"35ఎ. ఆదేశాలు ఇవ్వడానికి రిజర్వ్ బ్యాంక్ యొక్క అధికారం –(1) రిజర్వ్ బ్యాంక్ సంతృప్తి చెందిన చోట –**

(ఎ) ప్రజా ప్రయోజనం కోసం: లేదా

(ఎఎ) బ్యాంకింగ్ విధానం యొక్క ప్రయోజనాల కోసం ; లేదా

(బి) డిపాజిటర్ల ప్రయోజనాలకు హానికరమైన రీతిలో లేదా బ్యాంకింగ్ కంపెనీ ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా ఏదైనా బ్యాంకింగ్ కంపెనీ వ్యవహారాలు జరగకుండా నిరోధించడానికి; లేదా

(సి) సాధారణంగా ఏదైనా బ్యాంకింగ్ కంపెనీ యొక్క సరైన నిర్వహణను పొందడానికి సాధారణంగా బ్యాంకింగ్ కంపెనీలకు లేదా ముఖ్యంగా ఏదైనా బ్యాకింగ్ కంపెనీకి ఆదేశాలు జారీ చేయడం అవసరం , అది ఎప్పటికప్పుడు, అది సబబుగా భావించే ఆదేశాలను జారీ చేయవచ్చు మరియు బ్యాంకింగ్ కంపెనీలు లేదా బ్యాంకింగ్ కంపెనీ , సందర్భానుసారంగా, అటువంటి ఆదేశాలను పాటించడానికి కట్టుబడి ఉండాలి.

(2) రిజర్వ్ బ్యాంక్ , దానికి ప్రాతినిధ్యం వహించిన లేదా దాని స్వంత కదలికపై , సబ్-సెక్షన్ (1) కింద జారీ చేయబడిన ఏదైనా ఆదేశాన్ని

సవరించవచ్చు. లేదా రద్దు చేయవచ్చు , మరియు ఆవిధంగా ఏదైనా ఆదేశాన్ని సవరించడం లేదా రద్దు చేయడం ద్వారా అది సబబైనదిగా భావించే షరతులను విధించవచ్చు , దానికి లోబడి మార్పులు లేదా రద్దు ప్రభావం ఉంటుంది."

14. ఆర్.బి.ఐ. 2016 నుండి వివిధ సమస్యలపై 'మాస్టర్ డైరెక్షన్స్ ' జారీ చేస్తోంది. ఈ ఆదేశాలు ఆ నిర్ధిష్ట విషయంపై సూచనలను కలిగి ఉంటాయి. విధానములో మార్పు వచ్చినప్పుడల్లా మాస్టర్ డైరెక్షన్లులు నవీకరించబడతాయి మరియు అలాంటి మార్పులు ఆర్‌బిఐ వెబ్ సైట్ లో ప్రతిబింబిస్తాయి. సెక్షన్ 35ఎ ద్వారా ఒసగబడిన అధికారాన్ని వినియోగించుకొని, ఆర్‌బిఐ మోసాలపై మాస్టర్ డైరెక్షన్ లు జారీ చేసింది. జూన్ 2009 మరియు జనవరి 2016 మధ్య జారీ చేయబడిన మోసం , రిపోర్టింగ్ మరియు పర్యవేక్షణ వర్గీకరణపై మునుపటి ఏడు సర్క్యులర్లను ఏకీకృతం చేయడానికి మరియు నవీకరించడానికి 2016 జులై1 మోసాలపై ప్రధాన ఆదేశాలు 3 జులై 2017న నవీకరించబడ్డాయి. ప్రధాన ఆదేశాల యొక్క ఉద్దేశ్యం క్రింద వివరించబడింది:

**"1.3 ప్రయోజనం**

మోసాలను ముందుగానే గుర్తించి అందించడంతోపాటు పరిశోధకులకు నివేదించడం వంటి సకాలంలో పర్యవసానం చర్యలు చేపట్టడానికి వీలుగా బ్యాంకులకు ఒక లక్ష్యాన్ని అందించే ఉద్ధేశ్యంతో ఈ ఆదేశాలు జారీ చేయబడ్డాయి. మోసం చేసే వారిని ముందుగానే విచారణకు గురి చేయడానికి , సిబ్బంది జవాబుదారీతనాన్ని పరిశీలించడానికి మరియు సమర్ధవంతమైన విపత్తు నిర్వహణ చేయడం ఈ దర్యాప్తు సంస్థల లక్ష్యం. ఈ ఆదేశాలు బ్యాంకుల సమాచార కథనం ఆధారంగా మోసాలు , అన్యాయానికి వెనుకాడని రుణ గ్రహీతలు మరియు సంబంధిత పార్టీల వివరాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్.బి.ఐ) ద్వారా బ్యాంకులకు సమాచారాన్ని త్వరితంగా వ్యాప్తింపజేయడానికి వీలు కల్పిస్తాయి , తద్వారా తగు విధంగా విధానాలు మరియు అంతర్గత తనిఖీల ద్వారా అవసరమైన రక్షణలు / నివారణ చర్యలు ప్రవేశ పెట్టడానికి వీలు కలుగుతుంది మరియు బ్యాంకులు అటువంటి పార్టీలతో వ్యవహరించేటపుడు జాగ్రత్త వహించడానికి వీలు కలుగుతుంది."

15. నిర్ధిష్ట లక్ష్యాలను సాధించడానికి పైన పేర్కొన్న ఆదేశాలు జారీ చేయబడ్డాయి ( i) మోసాలను ముందుగానే మరియు సకాలంలో గుర్తించడం మరియు నివేదించడం ;(ii) దర్యాప్తు సంస్థలకు మోసాల గురించి ముందుగానే మరియు సకాలంలో నివేదించడం ; (iii) మోసం మరియు మోసపూరిత రుణగ్రహీతల వివరాలకు సంబంధించిన సమాచారాన్ని

బ్యాంకులకు త్వరితంగా వ్యాపింప జేయడం ; మరియు ( iv) బ్యాంకుల ద్వారా నివారణ చర్యలను సులభతరం చేయడం . ఈ ఉద్దేశాలు మోసాలపై మాస్టర్ డైరెక్షన్ లలోని క్లాజ్ 2.1.1 లో ప్రతిబింబిస్తాయి.

> "క్లాజ్ 2.1.1. బ్యాంకు చైర్మన్లు మరియు మేనేజింగ్ డైరెక్టర్లు/ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు (సిఎండి/సిఇఒలు) "మోసం నివారణ మరియు నిర్వహణ పని తీరు" పైన దృష్టి పెట్టాలి , ఇతరులతో పాటు , మోసాలా కేసులను సమర్థవంతంగా దర్యాప్తు చేయడానికి మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహ సత్వర నియంత్రణ మరియు ప్రబంధకులు మరియు న్యాయం అమలు చేసే అధికారులుకు సత్వరమే ఖచ్చితమైన నివేదికలను అందించడానికి వీలు కల్పించాలి."

(ప్రాముఖ్యత వివరణ)

16. క్లాజ్ 2.2.1 భారతీయ శిక్షాస్మృతి (ఐపికసి) , 1860లోని నిబంధనల ఆధారంగా మోసాలను వర్గీకరిస్తుంది:

> "క్లాజ్ 2.2.1 మోసాలను నివేదించడంలో ఏకరీతిగా ఉండటానికి , ప్రధానంగా భారతీయ శిక్షాస్మృతిలోని నిబంధనల ఆధారంగా మోసాలను ఈ క్రింది విధంగా వర్గీకరించారు:
>
> ఎ. దుర్వినియోగం మరీయూ విశ్వాస ద్రోహం
> బి. కల్పించిన సాధనాల ద్వారా మోసపూరిత సొమ్ముగా మార్చటం , ఖాతా పుస్తకాలను లేదా కల్పిత ఖాతాల ద్వారా తారుమారు చేయడం (హస్తరాఘనం) మరియు ఆస్తిని మార్చడం.
>
> సి. ప్రతిఫలం లేదా అక్రమ సంపాదన కోసం అనధికార పరపతి సౌకర్యాలు పొడిగించబడ్డాయి.
>
> డి. నగదు కొరత.
>
> ఇ. మోసపుచ్చడం మరియు దొంగ సంతకం చేయడం.
>
> ఎఫ్. విదేశీ మారక ద్రవ్యంతో కూడిన మోసపూరిత లావాదేవీలు
>
> జి. పైన పేర్కొన్న నిర్దిష్ట శీర్షికల క్రింద రాని ఏదైనా ఇతర రకాల మోసాలు."

17. సెంట్రల్ ఫ్రాడ్ రిజిస్ట్రీ (సి.ఎఫ్.ఆర్) ను (మోసపూరిత ఖాతాలపై సమాచారాన్ని పంచుకోవడానికి బ్యాంకులకు అధికారమిచ్చేందుకు వీలుగా ఆర్.బి.ఐ. రూపొందించిన దత్తాంశ ఆధారం (డేటా బేస్) వినియోగించుకోవాలని క్లాజ్ 3 బ్యాంకులకు సలహా ఇస్తుంది. మోసానికి సంబంధించిన సకాలంలో గుర్తించడం , నియంత్రించడం, నివేదించడం మరియు మోసంతో సంబంధం ఉన్న నష్టాలను తగ్గించడం కోసం సదరు ఆదేశాలలోని 3వ క్లాజ్ 3.3 మోసాలపై సకాలంలో సంచారాన్ని అందించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతుంది మరియు కాలీనత (టైమ్లీ నెస్) అవలంభించనందుకు బ్యాంకులను దండిస్తుంది:

> "3.3.1 మోసానికి సంబంధించిన అంశాలను నివేదించడంలో జాప్యం మరియు అసంపూర్ణ నివేదికలను సమర్పించడం నివారించడానికి సమాచార వ్యవస్థ తగిన విధంగా క్రమబద్ధ రూపంలో ఉండేలా బ్యాంకులు నిశ్చయపరచుకోవాలి. మోసానికి సంబంధించిన కేసులను ఆర్బిఐకి నివేదించడంలో సిబ్బంది జవాబుదారీతనాన్ని తప్పనిసరిగా నిర్ణాయించబడేలా బ్యాంకులు చూడాలి.
>
> 3.3.2. మోసాలను నివేదించడంలో జాప్యం మరియు అకారణంగా కార్య సాధన (మోడస్ అప రెండీ) గురించి ఇతర బ్యాంకులను అప్రమత్తం చేయడంలో ఆలస్యం మరియు నీతి నియమాలు లేని రుణ గ్రహీతలకు వ్యతిరేకంగా ముందు జాగ్రత్తగా సలహా /సి.ఎఫ్.ఆర్. ద్వారా సంచారాన్ని వ్యాపింపజేయడం వంటి కారణాల వల్ల మరెక్కడైనా ఇదే విధమైన మోసాలు జరగవచ్చు. అందువల్ల , ఆర్.బి.ఐ. మోసానికి సంబంధించిన కేసులను నివేదించే విషయంలో ఈ సర్క్యులర్ లో నిర్ణయించబడిన కాలపరిమితికి బ్యాంకులు ఖచ్చితంగా కట్టుబడి ఉండాలి , విఫలమైతే బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949లోని సెక్షన్ 47 (ఎ) కింద సూచించబడిన శిక్షార్హమైన చర్యలకు బాధ్యులవుతారు."
>
> (ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

18. మోసాలపై మాస్టర్ డైరెక్షన్స్ నాలుగు రకాల మోసాలకు నిర్మాణ క్రమ లక్ష్యాన్ని చేకూరుస్తుంది: ( i) నాలుగవ అధ్యాయం మోసపూరిత ప్రయత్నాలకు సంబంధించి వ్యవహరిస్తుంది; ( ii) ఏడవ అధ్యాయం చెక్కుకు సంబంధించి మోసాలకు సంబంధించి వ్యవహరిస్తుంది; (iii) ఎనిమిదవ అధ్యాయం రుణ మోసాలకు సంబంధించి వ్యవహరిస్తుంది. మరియు ( iv) పదవ అధ్యాయం దొంగతనం , కన్నపు దొంగతనం , దారి దోపిడి మరియు

బ్యాంకు దోపిడిల కేసులకు సంబంధించి వ్యవహరిస్తుంది. ప్రస్తుత బ్యాచ్ కేసుల వివాదం రుణ మోసాలతో వ్యవహరించే VIII వ అధ్యాయానికి సంబంధించినది.

19. ఆరవ అధ్యాయం సాధారణ నిబంధనగా , మోసం ధనాపహరణకు సంబంధించిన కేసులను ఎప్పుడు రాష్ట్ర పోలీసులకు లేదా సిబిఐకి పంపించాలని పేర్కొంది. ఎనిమిదవ అధ్యాయం మరింత పటిష్టమైన రక్షణలను చేకూర్చడమే కాక బ్యాంకులు సమాచారంతో కూడిన అభిప్రాయం ఏర్పరచుకున్న తర్వాత దర్యాప్తు సంస్థలకు మోసాలను నివేదించేలా చేస్తుంది. రుణ మోసాలను ఎదుర్కోవడానికి నిర్మాణక్రమ లక్ష్యాన్ని 07 మే 2015 నాటి సర్క్యులర్ ద్వారా ఉంచబడింది. నిర్మాణక్రమ లక్ష్యం క్లాజ్ 8.2లో పేర్కొనబడింది:

> "8.2 నిర్మాణ క్రమం లక్ష్యం నివారణ ముందస్తుగా గుర్తించడం , ఆర్బిఐ (వ్యవస్థ స్థాయి సమగ్రత , పర్యవేక్షణ మరియు వ్యాప్తి కోసం) మరియు దర్యాప్తు సంస్థలకు (మోసపూరిత రుణ గ్రహీతలపై క్రిమినల్ ప్రొసీడింగులను ప్రారంభించడానికి) మరియు సిబ్బంది జవాబుదారీ ప్రొసీడింగులను సకాలంలో ప్రారంభించడం (నిర్లక్ష్యం లేదా కుట్ర ఏదైనా ఉంటే నిర్ణయించడానికి) వంటి అంశాలపై బ్యాంకుల దృష్టిని కేంద్రీకరించడం ఈ నిర్మాణక్రమ లక్ష్యం , అదే సమయంలో బ్యాంకుల వ్యాపారం యొక్క సాధారణ ప్రవర్తన మరియు వారి రిస్క్ తీసుకునే సామర్థ్యం ప్రతికూలంగా ప్రభావితం కాకుండా మరియు బ్యాంకులపై ఎటువంటి కొత్త మరియు కఠినమైన బాధ్యతలను ఉంచబడకుండా చూసుకోవాలి. ఈ లక్ష్యాన్ని సాధించడానికి , నిర్మాణ క్రమం బ్యాంకుపై కాలపరిమితిని నిర్దేశించింది. రుణ జీవన చక్రంలో కాలక్రమం / దశల వారీ చర్యలు మోసాన్ని గుర్తించడానికి బ్యాంకు తీసుకునే మొత్తం సమయాన్ని కుదించి , శాసన o అమలు చేసే సంస్థలచే మరింత సమర్థవంతమైన చర్యలకు సహాయ కారిగా భావిస్తున్నారు. మోసం యొక్క ముందస్తు గుర్తింపు మరియు అవసరమైన దిద్దుబాటు చర్యలు , మోసం కొనసాగడానికి కారణమయ్యే నష్టాన్ని తగ్గించడానికి ముఖ్యమైనవి."

20. క్లాజ్ 8.3 ముందస్తు హెచ్చరిక సంకేతాలు ("ఈ.డబ్ల్యు.ఎస్")కు మరియు రెడ్ ఫ్లాగ్ ("ఆర్.ఎఫ్.ఏ) ఖాతాలతో వ్యవహరిస్తుంది. క్లాజ్ 8.3.1. కింద మోసపూరిత కార్యం పైన అనుమానం కలిగినప్పుడు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఈ.డబ్ల్యు.ఎస్ ఉండట o వలన దానిని తొలగించడానికి ఆర్.ఎఫ్.ఏ. ఒకటి రుణ ఖాతాలో తప్పులు చేయడం గురించి బ్యాంకు అధికారులను అప్రమత్తం చేసే ఈ.డబ్ల్యు.ఎస్ అనుబంధం IIలో పేర్కొనబడ్డాయి. పేర్కొన్న వాటిలో కొన్ని క్రింద ఇవ్వబడ్డాయి:

i. వార్షిక నివేదికలో ప్రకటించిన విధంగా చట్టబద్ధ సంస్థలకు వివాదరహిత చెల్లింపులో విఫలం;

బి. అధిక విలువ కలిగిన చెక్కులను గౌరవించకపోవడం;

ii. బకాయిల చేలింపులో జాప్యం;

iii. సాధారణ వ్యవహారంలో తప్ప బకాయి రుణ మొత్తాన్ని మూసివేయడానికి ఇతర బ్యాంకుల నుండి వచ్చే నిధులు;

iv. ఇప్పటికీ ఉన్న ప్రత్యేక బాధ్యత గల వ్యక్తుల ఎన్.ఓ.సీలు లేకుండా అనేక రుణదాతలకు ప్రత్యేక అదనపు రుసుము వసూలు చేయడం;

v. అదనపు సెక్యూరిటీల టైటిల్ పై వివాదం; మరియు

vi. చెల్లించాల్సిన అప్పు తనిఖీ నివేదికలో క్లిష్టమైన సమస్యలు.

21. ఈ.డబ్ల్యు.ఎస్ తప్పుడు చర్యలకు సంబంధించిన సూచలను అందిస్తుంది , ఇది తరువాత మోసాలకు దారితీయవచ్చు. ఈ.డబ్ల్యు.ఎస్ ఉండటం వల్ల ఒక బ్యాంకు అప్రమత్తం చేయబడుతుంది మరియు సంబంధిత బ్యాంకు ఖాతాపై వివరణాత్మక దర్యాప్తును ప్రారంభించడానికి తప్పనిసరిగా వాటిని ఉపయోగించాలి. క్లాజ్ 8.3.5. ప్రకారం ఖాతాలోని వ్యాపార వ్యవహారాలకు బాధ్యత వహించే అధికారి ఈ.డబ్ల్యు.ఎస్ యొక్క ఏదైనా వ్యక్తీకరణను బ్యాంకు ఏర్పాటు చేసిన ఫ్రాడ్ మానిటిరింగ్ గ్రూప్ ("ఎఫ్.ఎం.జి") నకు వెంటనే నివేదించాలి. ఈ నిబంధన ఈ.డబ్ల్యు.ఎస్ ను గుర్తించాలని మరియు ఆర్.ఎఫ్.ఏ. పై వివరణాత్మక దర్యాప్తును ప్రారంభించాలని బ్యాంకులను నిర్ధేశిస్తుంది.

22. క్లాజ్ 8.8 ఒక బ్యాంకు ఏకైక రుణదాతగా ఉన్న పరిస్థితులతో వ్యవహరిస్తుంది. అటువంటి పరిస్థితులలో , ఈ.డబ్ల్యు.ఎస్ ఉన్న బ్యాంకు ఖాతాను వర్గీకరించాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే బాధ్యత ఎఫ్.ఎంజీకి అప్పగించబడింది. ఆర్.ఎఫ్.ఏ లాగా , ఆర్.ఎఫ్.ఏ. స్థాయి తుది నిర్ణయం తీసుకునే ముందు బాహ్య ఆడిటర్లను ఉపయోగించడానికి బ్యాంకుకు అనుమతి ఉంది. అయితే , ఆరు నెలల్లోపు బ్యాంకు ఆర్.ఎఫ్.ఏ. హోదాను ఎత్తివేయడం గాని లేదా దర్యాప్తు లేదా ఫోరెన్సిక్ ఆడిట్ ప్రకారం ఖాతాను మోసం అని వర్గీకరించడం గాని చేయాలి.

23. క్లాజ్ 8.9. కన్సార్టియమ్ లేదా బహుళ బ్యాకింగ్ ఏర్పాట్ల కింద రుణాలు ఇవ్వడం గురించి వ్యవహరిస్తుంది. ("ఎం.బి.ఏ") క్లాజ్ 8.9.2. ప్రకారం ఎంబీఏ కింద రుణగ్రహీతకు

ఆర్థిక సహాయం చేసిన అన్ని బ్యాంకులు తదుపరి చట్టపరమైన చర్యలు , అనంతర పరీక్షలు (ఫాలో–అప్స్) వివరాలు మరియు సమాచార మార్పిడి. కోసం స్థిర ప్రాతిపదికన సాధారణంగా అంగీకరించిన వ్యూహం ఆధారంగా సమన్వయ చర్య తీసుకునేలా వ్యవహరిస్తుంది. క్లాజులు 8.9.4. మరియు 8.9.5. రుణగ్రహీత ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించే విధానం గురించి వ్యవహరిస్తుంది:

"8.9.4 ఏదైనా ప్రామాణిక ఖాతా లేదా ఎన్‌పిఏ ఖాతాను ఆర్.ఎఫ్.ఏ లేదా మోసపూరితమైనదిగా వర్గీకరించే ప్రారంభ నిర్ణయం వ్యక్తిగత స్థాయిలో ఉంటుంది మరియు ఇతర బ్యాంకులను అప్రమత్తం చేయడానికి సి.ఆర్.ఎల్.సి. చర్చ వేదికలో ఖాతా యొక్క ఆర్.ఎఫ్.ఏ. లేదా మోసపూరిత స్థితిని నివేదించడం ఈ బ్యాంకు బాధ్యత. ఒకవేళ ఈ దశలోనే ఖాతాను నేరుగా మోసపూరితంగా వర్గీకరించాలని వ్యక్తిగత బ్యాంకు స్థాయిలో నిర్ణయించినట్లాయితే, బ్యాంకు ఆ మోసాన్ని గుర్తించిన 21 రోజుల్లోపు ఆర్.బీ.ఐకి నివేదించి , కేసును ఎస్‌బిఐ/పోలీసులకు కూడా నివేదించాలి , ఇప్పటివరకు ఇది జరుగుతున్నట్లుగా , ఇంకా , ఆర్.ఎఫ్.ఏ/ఫ్రాడ్ వర్గీకరణ జరిగిన 15 రోజుల్లోపు , ఖాతాను రెడ్ ఫ్లాగ్ చేసిన లేదా మోసాన్ని గుర్తించిన బ్యాంకు, ఈ సమస్యపై చర్చించడానికి జె.ఎల్.ఎఫ్. సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కన్సార్టియమ్ లీడరును లేదా ఎంబిఏ కింద ఉన్న అతి పెద్ద రుణాదాతను అడుగుతుంది. అలా కోరిన జె.ఎల్.ఎఫ్. సమావేశాన్ని అటువంటి అభ్యర్థన వచ్చిన 15 రోజుల్లోగా తప్పనిసరిగా సమావేశ పరచాలి. ఒక విస్తృత ఒప్పందం ఉన్నట్లయితే , ఖాతాను మోసపూరితం అని వర్గీకరించాలి; లేకపోతే మొత్తం రుణంలో కనీసం 60 శాతం వాటితో బ్యాంకు మధ్య ఉన్న ఒప్పందం యొక్క మెజారిటీ నియమం ఆధారంగా , ఖాతాను అన్ని బ్యాంకులు రెడ్ ఫ్లాగ్ చేయాలి మరియు కన్సర్టీయమ్ లీడర్ లేదా ఎంబిఏ కింద అతి పెద్ద రుణదాత నియమించిన లేదా ప్రారంభించిన ఫోరెన్సిక్ ఆడిట్కు లోబడి ఉండాలి. బహుళ–బ్యాంకింగ్ ఏర్పాట్ల కన్సర్టీయ ంలో భాగంగా అన్ని బ్యాంకులు ఖర్చులను పంచుకోవాలి మరియు అటువంటి దర్యాప్తుకు అవసరమైన సహాయాన్ని అందించాలి.

8.9.5. ఆడిట్ కు అధికారం ఇచ్చే జె.ఎల్.ఎఫ్. సమావేశం తేదీ నుండి గరిష్టంగా మూడు నెలల వ్యవధిలో ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తి చేయాలి. ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తయిన 15 రోజులలోపు , జె.ఎల్.ఎఫ్. తిరిగి సమావేశమై , ఏకాభిప్రాయం ద్వారా లేదా పైన పేర్కొన్న విధంగా మెజారిటీ నియమం ద్వారా ఖాతా స్థితిని నిర్ణయించాలి ఒకవేళ ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించాలనే నిర్ణయం తీసుకున్నట్లయితే ,

అన్ని బ్యాంకుల్లో ఆర్.ఎఫ్.ఏ. స్థితి మోసపూరితంగా మార్చబడుతుంది మరియు పేర్కొన్న నిర్ణయం తీసుకున్న ఒక వారంలోపు ఆర్బిఐకి మరియు సి.ఆర్.ఎల్.సి. చర్చావేదికలో నివేదించబడుతుంది. అంతే కాకుండా, ఆర్బిఐ నివేదించిన 30 రోజుల్లోగా, బ్యాంకు కమిషనింగ్/ ఫోరెన్సిక్ ఆడిట్ ను ప్రారంభించేటప్పుడు కన్సర్టియమ్ / ఎంబీఏలోని అన్ని బ్యాంకుల తరపున సిబిఐ ఫిర్యాదు చేయాలి. ఈ ప్రయోజనం కోసం, ఫోరెన్సిక్ ఆడిట్ ను ప్రారంభించే బ్యాంకు ప్రైవేట్ రంగ బ్యాంకు అయితే, కన్సర్టియమ్/ఎంబీఏలోని ఖాతాకు అత్యధికంగా బహిర్గతం అయిన పి.యస్.యు బ్యాంకు ద్వారా సిబిఐ ఫిర్యాదు చేయబడుతుంది. కన్సర్టియమ్/ఎంబీఏ పి.యస్.యు బ్యాంక్ లేకపోతే లేదా అది ప్రైవేట్ రంగ బ్యాంకు /విదేశీ బ్యాంకు ద్వారా రుణలిచ్చే ఏకైక బ్యాంకు అయితే ప్రైవేట్ బ్యాంకు/విదేశీ బ్యాంకు ప్రస్తుత సూచనల ప్రకారం పోలీసులకు నివేదించాలి. ఇది మోసాన్ని గుర్తించి, కన్సర్టియమ్/ ఎంబీఏకు సమాచారం అందించిన మొదటి బ్యాంకు ఇప్పటికే దాఖలు చేసిన ఫిర్యాదుకు ఇది అదనంగా ఉంటుంది.

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

24. క్లాజ్ 8.9.4. ఒక ఖాతాను ఆర్.ఎఫ్.ఏ.గా లేదా మోసపూరితంగా వర్గీకరించే ప్రాథమిక నిర్ణయం వ్యక్తిగత బ్యాంకు అధీనంలో ఉంటుందని చెబుతుంది. బ్యాంకు ఖాతాను మోసపూరితమని వర్గీకరించిన తర్వాత, ఇతర బ్యాంకులను అప్రమత్తం చేయడానికి సెంట్రల్ రిపోజిటరీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫ్ లార్జ్ క్రెడిట్స్ చర్చా వేదికలో ఆర్.ఎఫ్.ఏ. లేదా మోసంపూరిత స్థితిని నివేదించడం ఆ బ్యాంకు బాధ్యత (సి.ఆర్.ఐ.ఎల్.సి) ఇతర ఒకవేళ వ్యక్తిగత బ్యాంకు వెంటనే ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించాలని నిర్ణయించుకున్నట్లయితే, మోసాన్ని గుర్తించిన 21 రోజుల్లోపు ఆర్.బీ.ఐ.కి నివేదించడం మరియు కేసును సిబిఐ/పోలీసులకు కూడా నివేదించాల్సిన బాధ్యత ఉంటుంది. ఇంకా, 15 రోజుల్లోపు వ్యక్తిగత బ్యాంకు ఈ సమస్యపై చర్చించడానికి జె.ఎల్.ఎఫ్. సమావేశాన్ని ఏర్పాటు చేయమని కన్సార్టియమ్ లీడరును లేదా ఎం.బీ.ఏ కింద ఉన్న అతిపెద్ద రుణదాతను కోరవచ్చు. అభ్యర్ధన వచ్చిన 15 రోజుల్లోగా జె.ఎల్.ఎఫ్. సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. విస్తృత ఏకాభిప్రాయం ఉన్నట్లయితే జె.ఎల్.ఎఫ్. ఖాతాను మోసపూరితమని వర్గీకరించవచ్చు. లేకపోతే, మొత్తం రుణంలో కనీసం 60 శాతం వాటాను కలిగి ఉన్న బ్యాంకుల మధ్య ఒప్పందం ఆధారంగా, ఖాతాను అన్ని బ్యాంకులు రెడ్ ఫ్లాగ్ చేయాలని మరియు కన్సర్టియమ్ లీడర్ లేదా ఎంబిఏ కింద అతిపెద్ద రుణదాత నియమించిన లేదా ప్రారంభించిన ఫోరెన్సిక్ ఆడిట్కు లోబడి ఉండాలని నిబంధన సూచిస్తుంది.

25. క్లాజ్ 8.9.5. ప్రకారం అధికారం ఇచ్చే జె.ఎల్.ఎఫ్. సమావేశం తేదీ నుండి 3 నెలల్లోపు ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తి చేయాలని ఆడిట్ పూర్తయిన 15 రోజుల్లోగా జె.ఎల్.ఎఫ్. ఖాతాను మోసపూరితంగా వర్గీకరించి ఆర్.బీ.ఐ. నివేదించాలి ఆర్.బీ.ఐ.కి. నివేదించిన 30 రోజుల్లోగా కన్సార్టియంలోని అన్ని బ్యాంకుల తరపున సిబిఐకి ఫిర్యాదు చేయాలన్న నిబంధన ఆడిట్ ను ప్రారంభించే బ్యాంకుకు కూడా అవసరం.

26. క్లాజ్ 8.11 శాసనం అమలు జరిపే సంస్థలకు ఫిర్యాదులను దాఖలు చేయడానికి సంబంధించినది. క్లాజ్ 8.11.1. ప్రకారం మోసాలను గుర్తించిన వెంటనే బ్యాంకులు శాసనం అమలు జరిపే సంస్థలకు వెంటనే ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. పత్రాలు కోల్పోవడం సాక్షులు లభ్యం కాకపోవడం , రుణగ్రహీతలు , పరారీలో ఉండటం డబ్బు జాడ కోల్పోవడం మరియు మోసపూరిత రుణగ్రహీతల తప్పు వల్ల ఆస్తుల నష్టానికి దారి తీయవచ్చు కాబట్టి ఫిర్యాదు దాఖలు చేయడంలో ఆలస్యాన్ని నివారించాలని ఈ నిబంధన బ్యాంకులను ఆదేశిస్తుంది.

27. మోసపూరిత రుణ గ్రహీతలకు శిక్షార్హమైన చర్యలు క్లాజ్ 8.12లో ఈ క్రింది విధంగా ఉన్నాయి:

> 8.12. మోసపూరిత రుణగ్రహీతలకు శిక్షార్ణమైన
>
> 8.12.1.సాధారణంగా, ఉద్దేశపూర్వక ఎగవేతదారులకు వర్తించే శిక్షార్హమైన నిబంధనలు బ్యాంకింగ్ వ్యవస్థ నుండి లేదా వారు అనుబంధంగా ఉన్న కంపెనీల ద్వారా మూలధన మార్కెట్ల నుండి నిధులను సేకరించే విషయంలో కంపెనీ ప్రమోటర్ డైరెక్టర్ (లు) మరియు ఇతర పూర్తికాల డైరెకర్లతో సహ మోసపూరిత రుణగ్రహీతలకు వర్తిస్తాయి. ముఖ్యంగా, బాకీ చెల్లించని మరియు ఖాతాలో మోసం చేసిన రుణగ్రహీతలు బ్యాంకు పొందకుండా నిషేధించబడతారు.
>
> షెడ్యూల్ వాణిజ్య బ్యాంకులు , అభివృద్ధి ఆర్థిక సంస్థలు , ప్రభుత్వ యజమాన్యంలోని ఎన్.బీ.ఎఫ్.సీలు, పెట్టుబడి సంస్థలు మొదలైన వాటి నుండి మోసం చేయబడిన మొత్తాన్ని పూర్తిగా చెల్లించిన తేదీ నుండి ఐదేళ్ల కాలవ్యవధి వరకు బ్యాంకు ద్రవ్య సహాయం పొందకుండా నిషేడించబడతారు. ఈ వ్యవధి తరువాత , అటువంటి రుణగ్రహీతకు రుణాలు ఇవ్వాలా వద్దా అనే దానిపై వ్యక్తిగత సంస్థలు నిర్ణయం తీసుకోవాలి. శిక్షార్హమైన నిబంధనలు పూర్తి కాలం కాని డైరెక్టర్లకు (నామినీ

డైరెక్టర్లు మరియు స్వతంత్ర డైరెక్టర్ల వంటివి) వారి ప్రమేయం యొక్క నిశ్చయాత్మక రుజువు ఆధారంగా అరుదైన సందర్భాలలో మాత్రమే వర్తిస్తాయి.

8.12.2. ఆర్.ఎఫ్.ఏ. లేదా మోసపూరిత ఖాతాల విషయంలో పునర్వ్యవస్థీకరణ లేదా అదనపు సౌకర్యాలకు మంజూరు చేయబడదు. ఏదేమైనా , ఇప్పటికే ఉన్న ప్రమోటర్ల స్థానంలో కొత్త ప్రమోటర్లు ఉన్న మోసం/దుష్కృత్యం కేసులలో మరియు రుణగ్రహీత సంస్థ అటువంటి మునుపటి ప్రమోటర్లు/మేనేజ్ మెంటు నుండి పూర్తిగా వేరు చేయబడిన సందర్భాల్లో , బ్యాంకులు మరియు జె.ఎల్.ఎఫ్. మునుపటి ప్రమోటర్లు/మేనేజ్ మెంటుపై నేరపూరిత చర్యలను కొనసాగించడంపై నిష్పక్షపాతంగా వారి సాధ్యత ఆధారంగా అటువంటి ఖాతాల పునర్నిర్మాణంపై అభిప్రాయాన్ని తీసుకోవచ్చు.

8.12.3. క్రిమినల్ ఫిర్యాదు కొనసాగుతుందని షరతులు నిర్దేశిస్తే తప్ప , మోసపూరిత రుణగ్రహీత కూడిన రాజీ పరిష్కారం అనుమతించబడదు.

8.12.4. పైన పేర్కొన్న రుణగ్రహీతతో పాటు –మోసగాళ్ళు , బిల్డర్లు , గిడ్డంగి/కోల్డ్ స్టోరేజ్ యజమానులు , మోటారు వాహనం/ట్రాక్టర్ డీలర్లు , ట్రావెల్ ఏజెంట్లు మొదలైన తృతీయ పక్షాలు మరియు వాస్తు శిల్పులు , వాల్యుయర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, న్యాయవాదులు మొదలైన నిపుణులు కూడా క్రెడిట్ మంజూరు/పంపిణీలో కీలక పాత్ర పోషిస్తే లేదా మోసాల నేరాలను సులభతరం చేస్తే కూడా జవాబుదారీగా ఉంటారు. మోసాలకు పాల్పడిన అటువంటి పార్టీల వివరాలను ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ (ఐబిఎ)కు నివేదించాలని బ్యాంకులు సూచిస్తున్నాయి.

8.12.5. ఐబిఎకు నివేదించే ముందు , బ్యాంకులు సంబంధిత తృతీయ పక్షాల ప్రమేయం గురించి తమను తాము సంతృప్తి పరచుకోవాలి మరియు వారికి విన్నవించే అవకాశాన్ని కూడా అందించాలి. ఈ విషయంలో బ్యాంకులు సాధారణ విధానాలను అనుసరించాలని మరియు అనుసరించిన ప్రక్రియలను తగిన విధంగా నమోదు చేయాలి. అటువంటి సమాచారం ఆధారంగా , ఐబిఎ , బ్యాంకుల మధ్య సర్క్యులేషన్ కోసం అటువంటి తృతీయ పక్షాల హెచ్చరిక జాబితాలను సిద్ధం చేస్తుంది."

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

28. క్లాజ్ 8.12.1 ఉద్దేశపూర్వక ఎగవేతదారులకు వర్తించే శిక్షర్హమైన నిబంధనలు బ్యాంకింగ్ వ్యవస్థ మరియు ఆర్థిక సంస్థల నుండి నిధుల సేకరణకు సంబంధించి

మోసపూరిత రుణగ్రహీతలకు వర్తిస్తాయని సూచిస్తోంది. ముఖ్యంగా , ఈ నిబంధన ప్రకారం , మోసపూరిత రుణగ్రహీతలలో రుణాలు తీసుకునే కంపెనీ ప్రమోటర్లు, డైరెక్టర్లు మరియు ఇతర పూర్తికాల డైరెక్టర్లు ఉంటారు. ఇది మోసాన్ని నిరోధిస్తుంది. మోసపూరిత మొత్తాన్ని పూర్తిగా చెల్లించిన తేదీ నుండి ఐదేళ్ల కాలానికి షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు , అభివృద్ధి ఆర్థిక సంస్థలు , ప్రభుత్వ యజమాన్యంలోని ఎన్.బి.ఎఫ్.సీలు పెట్టుబడి సంస్థలు మొదలైన వాటి నుండి బ్యాంకింగ్ ఫైనాన్స్ పొందడం ద్వారా రుణగ్రహీతలు. ఐదేళ్ల వ్యవధి పూర్తయిన తర్వాత కూడా, రుణాలు తీసుకునే కంపెనీ డైరెక్టర్లు మరియు ప్రమోటర్లతో సహ మోసపూరిత రుణగ్రహీతలకు రుణాలు ఇవ్వాలా వద్దా అనేది వ్యక్తిగత ఆర్థిక సంస్థలు నిర్ణయిస్తాయి. అదనంగా , క్లాజ్ 8.12.2. ప్రకారం మోసపూరిత రుణగ్రహీతలకు బ్యాంకులు మరియు ఆ విధమైన ఇతర ఆర్థిక సంస్థల పునర్వ్యవస్థీకరణ లేదా అదనపు సౌకర్యాలను మంజూరు చేయడాన్ని నిరాకరిస్తాయి.

## డి.2 ఆడి ఆల్టేరమ్ పార్టెమ్

29. సహజ న్యాయ సూత్రాల నిబంధనలు చట్టపరమైన సంప్రదాయం కాదని మనం గుర్తించుకోవాలి. అవి నిర్ణయాధికారం మరియు తీర్పు చెప్పే అధికారులు అనుసరించాల్సిన ముఖ్యమైన బాధ్యతలను కలిగి ఉంటాయి. సహజ న్యాయసూత్రాలు న్యాయ , పాక్షిక – న్యాయ మరియు పరిపాలన అధికారుల ద్వారా ప్రక్రియ మరియు సారాంశం పరంగా ఏక పక్ష చర్యకు వ్యతిరేకంగా హామీగా పనిచేస్తాయి. సహజ న్యాయం యొక్క రెండు ప్రాథమిక సూత్రాలు భారతీయ న్యాయశాస్త్రంలో స్థిరపడిపోయాయి: (i) నెమోజూడెక్స్ ఇన్ కాసా సువా, అనగా, ఏ వ్యక్తి తమ సొంత కేసులో న్యాయమూర్తిగా ఉండకూడదు: మరియు(ii) ఆడి ఆల్టేరమ్ పార్టెమ్, అనగా పరిపాలనా, న్యాయ లేదా పాక్షిక న్యాయ చర్యల ద్వారా ప్రభావితమైన వ్యక్తి నిర్ణయం తీసుకునే ముందు తప్పని సరిగా వినాలి. న్యాయస్థానాలు సాధారణంగా సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఉన్న చట్టబద్ధమైన నిబంధన యొక్క వివరణకు అనుకూలంగా ఉంటాయి, ఎందుకంటే చట్టబద్ధమైన అధికారులకు ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే ఉద్దేశం ఉండదని భావించబడుతుంది. సదరు సూత్రాలు వర్తించడమన్న విషయం కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. పరిపాలన అధికారాన్ని ఉపయోగించే అధిశాన o యొక్క భాష మరియు ప్రాథమిక పథకం , అధికారం ఒసగబడిన స్వభావం మరియు ప్రయోజనం మరియు ఆ అధికారాన్ని ఉపయోగించడం యొక్క తుది

ప్రభావం పైన ఆధారపడి ఉంటాయి. {యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ కల్నల్ జె.ఎన్. సిన్హా [(1970))2యస్.సి.సి.458].

30. మోసాలపై మాస్టర్ డైరెక్షన్స్ కింద నిర్దేశించిన విధానం ప్రకారం రుణగ్రహీత ఖాతాలను మోసపూరితమైనవిగా వర్గీకరించడంలో బ్యాంకుల చర్యలు సహజ న్యాయ సూత్రాల నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని రుణగ్రహీతలు వాదిస్తుండగా ఆర్.బి.ఐ , రుణదాత బ్యాంకులు ఈ సూత్రాలను దర్యాప్తు సంస్థలకు క్రిమినల్ నేరాన్ని నివేదించే దశలో వర్తింపజేయలేరని వాదిస్తున్నాయి. ప్రారంభంలో, క్రిమినల్ నేరాన్ని నివేదించే దశలో సహజ న్యాయ సూత్రాల నిబంధనలు వర్తించవని మేము స్పష్టం చేస్తున్నాము , ఇది ఈ కోర్టు ఆమోదించిన చట్టం సుస్థిరమైన **యూ నియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ డబ్ల్యు.ఎన్ చద్దా**[1993 సప్లిమెంట్ (4) యస్.సి.సి.260] కేసులో, ఈ కోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం, ప్రతి క్రిమినల్ కేసులో నిందితులకు వ్యతిరేకంగా ఏదైనా చర్య తీసుకునే ముందు వారిని విచారించే అవకాశాన్ని వారికి కల్పించడం " విచారణను నిరుత్సాహ పరుస్తుంది , చట్టం కోరినట్లుగా సత్వర చర్య తీసుకోవడాన్ని అడ్డుకుంటుంది , న్యాయపరమైన లక్ష్యాలను ఒడిస్తుంది మరియు దర్యాప్తుకు సంబంధించిన చట్టంలోని నిబంధనలను నిర్జీవమైనవి గాను , అసంబద్ధమైనవి గాను మరియు స్వీయ–ఓటమి కలిగించేవి గాను చేస్తుంది" అని పేర్కొంది. మళ్ళీ, **అంజు చౌదరి వర్సెస్ స్టేట్ ఆఫ్ యు.పి.** [(2013)6యస్.సి.సి. 384] కేసులో ఈ కోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , 1973 ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు విచారణ హక్కును కల్పించదని పునరుద్ఘాటించింది.

31. మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలోని ఎనిమిదవ అధ్యాయం ఒక అభిప్రాయాన్ని ఏర్పరచుకునే ముందు బ్యాంకులు అనుసరించాల్సిన వివరణాత్మక విధానాలను అందిస్తుంది. రుణగ్రహీతలపై క్రిమినల్ ఫిర్యాదులో చర్యలు తీసుకునే ముందు ఈ అధ్యాయం ప్రకారం , రుణగ్రహీత ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించిన తరువాత రుణదాత బ్యాంకులు రుణగ్రహీతపై సిబిఐకి నివేదించాలి. ఏదేమైనా , రుణగ్రహీత ఖాతాను వర్గీకరించడం అమలు జరిపే అధికారులకు నేరపూరిత ఫిర్యాదును నివేదించడానికి దారి తీయడమన్నది అంత సులభతరం కాదు ; ఇది క్లాజ్ 8.12 కింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలకు శిక్షార్హమైన పరిణామాలను కూడా కలిగిస్తుంది.

32. మోసాలపై మాస్టర్ డైరెక్షన్స్ కింద సమాచారంతో కూడిన అభిప్రాయాన్ని ఏర్పరుచుకునే ప్రక్రియ పరిపాలనా స్వభావం కలిగి ఉంటుంది. దీనిని ఆర్.బి.ఐ. రుణదాత బ్యాంకులు కూడా తమ లిఖితపూర్వక సమర్పణలలో అంగికరించాయి. న్యాయబద్ధ మరియు అర్ధ న్యాయబద్ధ విధులతో పాటు పరిపాలనా చర్యలకు కూడా ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ నియమం వర్తిస్తుంది అనేది ఇప్పుడు స్థిరపడిన చట్ట సూత్రం. [ఎ.కె. క్రైపాక్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా , (1969)2 యస్.సి.సి.262 ; గవర్నింగ్ బాడీ , సెయింట్ ఆంథోనీ కాలేజీ షిల్లా oగ్ అండ్ అదర్స్ వర్సెస్ రెవ రెండ్ ఫాదర్ పాల్ పెట్టా ఆఫ్ షిల్లా oగ్ (1988) సప్లిమెంట్ యస్.సి.సి.676; ఉమానాథ్ పాండే అండ్ అదర్స్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తర ప్రదేశ్ , (2009)12 యస్.సి.సి.40] ఒక పరిపాలనా చర్య ఒక వ్యక్తికి లేదా సంస్థకు పౌర పరిణామాలకు దారి తీసినప్పుడు వినిపించే అవకాశాన్ని అందించే నిబంధనలు చేయడం తప్పనిసరి అని పరిపాలనాపరమైన శాసనములో స్థిరపడిన స్థానం కూడా.

33. **స్టేట్ ఆఫ్ ఒరిస్సా వర్సెస్ డాక్టర్ (మిస్) బినా పాని డి** [ఎ.ఐ.ఆర్.1967 యస్.సి. 1269] శిక్షత్మక లేదా హానికరమైన చర్యలు తీసుకునే అధికారం ఉన్న ప్రతి అధికారికి న్యాయబద్ధమైన అవకాశాన్ని కల్పించాల్సిన బాధ్యత ఉందని ఈ కోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం పేర్కొంది. ఇంకా పౌర పరిణామాలతో కుడిన పరిపాలన చర్య తప్పనిసరిగా సహజ న్యాయసూత్రాల నియమాలకు అనుగుణంగా ఉండాలని ఈ కోర్టు పేర్కొంది.

> "9.[.] ప్రతికూల అభిప్రాయంతో ఒక ఉత్తర్వు జారీ చేయాలను కుంటున్నారో ఆ పక్షం విచారణకు అర్హులు అనే నియమం పౌర పరిణామాలకు సంబంధించిన విషయాలపై న్యాయబద్ధంగా తీర్పు ఇచ్చే అధికారం ఇవ్వబడిన న్యాయ ట్రిబ్యునలు మరియు వ్యక్తుల సంస్థలకు సమానంగా వర్తిస్తుంది. రాష్ట్రం లేదా దాని అధికారులు తమకు తాముగా అధికారాన్ని వినియోగించకుండా ప్రతిపౌరుడు రక్షించబడటం మన రాజ్యాంగ వ్యవస్థ యొక్క ప్రాథమిక నియమాలలో ఒకటి. అందువల్ల న్యాయపరంగా చట్టం యొక్క కర్తవ్యం నిర్వహించడానికి ఉద్దేశించిన విధి యొక్క స్వభావం నుండి పుడుతుంది: ఇది జోడించబడినట్టుగా చూపించాల్సిన అవసరం లేదు. ఒక వ్యక్తి యొక్క

ప్రతికూల అభిప్రాయాన్ని నిర్ణయించే మరియు నిర్ధారించే అధికారం గనక ఉన్నట్లయితే, న్యాయపరంగా వ్యవహరించాల్సిన బాధ్యత అటువంటి అధికారాన్ని వినియోగించడంలో అ ంతర్లీనంగా ఉంటుంది. న్యాయం యొక్క ముఖ్యమైన అవశ్యకతలను విస్మరించి , ఒక వ్యక్తి యొక్క ప్రతికుల అభిప్రాయంతో ఒక ఉత్తర్వు జారీ చేయబడినట్లయితే ఆ ఉత్తర్వు చెల్లదు. ఇది చట్టబద్ధతతో కూడిన ప్రాధమిక భావన మరియు దాని ప్రాముఖ్యత ప్రత్యేక సందర్భంలోనైనా శాసన ప్రాముఖ్యతను అధిగమిస్తుంది."

34. **మేనకా గాంధీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా** [(1978)1 యస్.సి.సి.248] కేసులో ఈ కోర్టులోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం పౌర పరిణామాలకు సంబంధించిన అధికారం యొక్క నిర్ణయం ద్వారా ప్రతికూలంగా ప్రభావితమైన ఏ వ్యక్తికైనా తప్పనిసరిగా విచారణకు అవకాశం ఇవ్వాలి. అని తీర్పు నిచ్చింది. ఈ కోర్టు యొక్క అనేక నిర్ణయాలలో ఇది పునరుద్ఘాటించబడింది. చట్టం యొక్క స్థిరమైన స్థానం దృష్ట్యా , మన ముందు తలెత్తే తదుపరి ప్రశ్న పౌర పరిణామాలు ' అనే పదబంధం యొక్క పరిధి మరియు నిర్వచనం.

35. **మోహిందర్ సింగ్ గిల్ వర్సెస్ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ , న్యూఢిల్లీ** [(1978)1 యస్.సి.సి.405] కేసులో ఈ కోర్టు యొక్క రాజ్యాంగ ధర్మాసనం 'పౌర పరిణామాలు' కేవలం ఆస్తి లేదా వ్యక్తిగత హక్కుల ఉల్లంఘనను కవర్ చేయడమే కాకుండా పౌర స్వేచ్చలు , భౌతిక లేములు మరియు ఆర్థికేతర నష్టాలను కూడా కలిగి ఉన్నట్లుగా పేర్కొంది. ఆ సందర్భంలో , ఓటు వేయడానికి ప్రజాస్వామ్య హక్కును నిరాకరించడం పౌర పరిమాణాలను కలిగిస్తుందని కోర్టు అభిప్రాయపడింది. **ఢీకే యాదవ్ వర్సెస్ జె.ఏం.ఎ ఇండస్ట్రీస్** [(1993)3 యస్.సి.సి.259] కేసులో ఈ కోర్టులోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం "ఒక పౌరుడు తన పౌర జీవితాన్ని ప్రభావితం చేసే ప్రతిదీ పౌర పరిణామాలను కలిగిస్తుంది." అని అభిప్రాయపడింది."

36. **కెనరా బ్యాంక్ వర్సెస్. వి.కె. అవస్థి** [(2005)6 యస్.సి.సి.321] కేసులో , ఈ కోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం పౌర పరిమాణాలతో కూడిన పరిపాలనా చర్యలకు సహజ న్యాయం యొక్క సూత్రాల చరిత్ర , పరిధి మరియు వినియోగాన్ని ఈ క్రింది పదాలలో క్లుప్తంగా సారాంశీకరించింది:

> 14. సహజ న్యాయం అనే భావన ఇటీవలి సంవత్సరాలలో చాల మార్పులకు గురైంది. సహజ న్యాయసూత్రాల నిబంధనలు ఎల్లప్పుడు ఒక శాసనంలో లేదా దాని కింద రూపొందించబడిన నిబంధనలలో స్పష్టంగా పొందుపరచబడే నియమాలు కావు. అవి ఒక శాసనం ప్రకారం నిర్వర్తించాల్సిన విధి యొక్క స్వభావం నుండి సూచించబడవచ్చు. సహజ న్యాయసూత్రాలలోని ఏ నిర్దిష్ట నిబంధనన సూచించాలి. మరియు ఇచ్చిన కేసులో దాని సందర్భం ఎలా ఉండాలి అనేది చాలా మేర ఆ కేసు యొక్క వాస్తవం మరియు పరిస్థితులపై, విచారణ జరిగే శాసనం యొక్క నిర్మాణక్రమంపై చాలా వరకు ఆధారపడి ఉండాలి. న్యాయపరమైన చట్టం మరియు పరిపాలన చట్టం మధ్య ఉన్న పాత వ్యత్యాసంకనుమరుగైంది.పౌర పరిణామాలతో కూడిన పరిపాలనాపరమైన క్రమం కూడా సహజ న్యాయ నియమాలకు అనుగుణంగా ఉండాలి. "పౌర పరిణామాలు" అనే వ్యక్తీకరణ కేవలం ఆస్తి లేదా వ్యక్తిగత హక్కుల ఉల్లంఘనను మాత్రమే కాకుండా పౌర హక్కులు , భౌతిక లేములు మరియు ఆర్థికేతర నష్టాలను కూడా కలిగి ఉంటుంది. దాని విశాలమైన గొడుగులో పౌర జీవితంలో ఒక పౌరుడిని ప్రభావితం చేసే ప్రతిదీ ఉంటుంది.
>
> (ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది.)

పౌర పరిణామాలు కేవలం ఆస్తి లేదా వ్యక్తిగత హక్కులను ఉల్లంఘించడమే కాకుండా , పౌర స్వేచ్ఛలు, భౌతికలేములు మరియు ఆర్థికేతర నష్టాలను కూడా ఉల్లంఘిస్తాయని న్యాయపరమైన ఆలోచన యొక్క స్థిరమైన నమూనా ఉంది. పౌర పరిణామాలను కలిగి ఉన్న లేదా పౌరుడిని ప్రతికూలంగా ప్రభావితం చేసే ప్రతి ఉత్తర్వు లేదా ప్రొసీడింగు సహజ న్యాయసూత్రాల నిబంధనలకు అనుగుణంగా ఉండాలి.

37. మోసాలపై మాస్టర్ డైరెక్షన్స్ కింద రుణగ్రహీత ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించడంవల్ల రుణగ్రహీతలకు పౌర పరిణామాలు ఎదురవుతాయా అనేది మా పరిశీలనకు అవసరమైన తదుపరి ప్రశ్న.

38. మోసాలపై మాస్టర్ డైరెక్షన్ల లోని క్లాజ్ 8.12.3 లో పరిగణించబడిన పౌర పరిణామాలు సహేతుకమైనవని ఆర్ బి ఐ మరియు ఋణదాత బ్యాంకులు వాదించాయి. ఈ నిబంధన ప్రకారం , కంపెనీ ప్రమోటర్లు మరియు డైరెక్టర్లతో సహ రుణగ్రహీత అయిదేళ్లపాటు , బహుశా అంతకుమించి కూడా ఫైనాన్షియల్ మార్కెట్లు మరియు క్రెడిట్ మార్కెట్లనుండి రుణాన్ని పొందకుండా నిషేధించబడతారు. ఆర్.బి.ఐ. మరియు రుణదాత బ్యాంకుల ప్రకారం , అటువంటి పరిమితిని ప్రజా ప్రయోజనాల దృక్కోణం నుండి గ్రహించాలి. మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలో నిర్దేశించిన బ్యాంకింగ్ వ్యవస్థను రక్షించడానికి ప్రజా

ప్రయోజనలకోసం రూపొందించబడిందని అంగీకరిస్తూనే రుణగ్రహీతలకు కలిగే తీవ్రమైన పౌర పరిణామాలను మేము విస్మరించలేము.

39. మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలోని క్లాజ్ 8.12 రుణగ్రహీతలకు శిక్షార్హమైన చర్యలతో వ్యవహరిస్తుంది. క్లాజ్ 8.12.1 ఉద్దేశపూర్వక ఎగవేతదారులకు వర్తించే శిక్షార్హమైన నిబంధనలు రుణగ్రహీత కంపెనీ యొక్క ప్రమోటర్లు మరియు డైరెక్టర్లతో సహా మోసపూరిత రుణగ్రహీతలకు వర్తిస్తాయని సూచిస్తుంది. ఉద్దేశపూర్వక ఎగవేతకారులపై మాస్టర్ సర్క్యులర్ కింద ఉద్దేశపూర్వక ఎగవేతదారులకు వర్తించే పరిణామాలు **జా డెవెలపర్స్** (పైన పేర్కొనబడినది) కేసులో వివరించబడ్డాయి.

9. [.] ఒక వ్యక్తి ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా వర్గీకరించబడిన తర్వాత తీవ్రమైన పరిణామాలు సంభవిస్తాయి. ఆ పరిణామాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి ;

(ఏ ) ఏ బ్యాంకు / ఆర్థిక సంస్థ ద్వారా అదనపు సౌకర్యాలు మంజూరు చేయబడవు [పేరా 2.5(ఏ)]

(బి) పారిశ్రామికవేత్తలు / ప్రమోటర్లు 5 సంవాత్సరాల కాలానికి సంస్థాగత ఫైనాన్స్ నుండి నిషేధించబడతారు [పేర 2.5(ఏ)]

(సి) క్రిమినల్ ఫిర్యాదులతో సహా ఏదైనా చట్టపరమైన చర్యలను ప్రారంభించవచ్చు [పేర 2.5 (బి)]

(డి) ఉద్దేశపూర్వక ఎగవేతదారుల నిర్వహణను మార్చడంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు చురుకైన విధానాన్ని అవలంభించాలి [పేర 2.5 (సి)]

(ఈ) ఉద్దేశపూర్వక ఎగవేతదారు యొక్క ప్రమోటర్ / డైరెక్టర్ ను మరొక రుణ సంస్థ నియమించదు [పేర 2.5(డి)]

(ఎఫ్) దివాళా స్మృతి , 2016 లోని సెక్షన్ 29-ఏ ప్రకారం, ఉద్దేశపూర్వక ఎగవేతదారుడు పరిష్కార దరఖాస్తుదారుగా ఉండలేరు."

40. పైన పేర్కొన్న పరిణామాలతోపాటు , మోసాలపై మాస్టర్ డైరెక్షన్స్ కింద రుణగ్రహీతలు ఈ క్రింది పరిణామాలను కూడా అనుభవించాల్సి ఉంటుంది.

ఏ) ఆర్ ఎఫ్ ఏ లేదా మోసపూరిత ఖాతాల విషయంలో ఎటువంటి పునర్వ్యవస్థీకరణ చేయబడదు (క్లాజ్ 8.12.2)

బి) నేరపరమైన ఫిర్యాదు కొనసాగుతుందని షరతులు నిర్దేశిస్తే తప్ప మోసపూరిత రుణగ్రహీతతో సంబంధం ఉన్న పరిష్కారంపై రాజీ అనుమతించబడదు (క్లాజ్ 8.12.3)

మోసాలపై డైరెక్షన్స్ కల ప్రకారం రుణగ్రహీత ఖాతాను మోసపూరితంగా వర్గీకరించడం రుణగ్రహీతకు కష్టమైన పాపుర పరిణామాలను కలిగిస్తుందని పైన పేర్కొన్న పరిణామాలు సూచిస్తున్నాయి. ఒక ఖాతాను మోసపూరితంగా వర్గీకరించడం అనేది దర్యాప్తు సంస్థలకు వాస్తవాన్ని నివేదించడమే కాకుండా క్లాజులు 8.12.1 మరియు 8.12.13 లో పేర్కొన్న విధంగా ఇతర శిక్షాత్మక మరియు పౌర పరిణామాలను కలిగి ఉంటాయి. మాస్టర్ డైరెక్షన్లలోని క్లాజ్ 8.12.1 ప్రకారం సంస్థాగత ఫైనాన్స్ ను పొందకుండా వారిని నిరోధించడం రుణగ్రహీత వ్యాపారాన్ని కొనసాగించే ప్రాథమిక హక్కును ప్రభావితం చేస్తుందని సమర్పించడానికి రుణగ్రహీతలు **జా డెవెలపర్స్** (పైన పేర్కొనబడినది) కేసుపై ఆధారపడ్డారు. మరోవైపు ఆర్.బి.ఐ మరియు రుణదాత బ్యాంకులు **జా డెవలపర్స్** (పైన పేర్కొనబడినది) కేసులోని పరిశీలనలపై ఆధారపడటం తప్పు అని వాదించారు , ఎందుకంటే ఈ నిర్ణయం రుణగ్రహీతను ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా వర్గీకరించడానికి సంబంధించినది , అయితే ప్రస్తుత అప్పీళ్ల బ్యాచ్ రుణగ్రహీత ఖాతాను మోసపూరితమని వర్గీకరించడంతో వ్యవహరిస్తుంది.

41. ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై మాస్టర్ సర్క్యులర్లో నిర్దేశించిన విధానం ప్రకారం ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా ప్రకటించబడిన వ్యక్తికి అటువంటి ప్రకటన చేయడానికి ముందు వారికి నచ్చిన న్యాయవాది ద్వారా ప్రాతినిధ్యం వహించే అర్హత ఉందా అనేది **జా డెవెలపర్స్** (పైన పేర్కొనబడినది) కేసులోని విషయం. ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై మాస్టర్ సర్క్యులర్ లోని పేరా 3 లో సూచించిన ప్రొసీడింగుల సమయంలో రుణగ్రహీతకు న్యాయవాది ద్వారా ప్రాతినిధ్యం వహించే హక్కు లేదని కోర్టు అభిప్రాయపడింది. ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై మాస్టర్ సర్క్యులర్ లోని 3వ పేరా ఉద్దేశపూర్వక ఎగవేతదారుని గుర్తించడానికి రెండు అంచెల ప్రక్రియను అందిస్తుంది. మొదటి దశలో, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లేదా తత్సమానమైన అధికారులతో కూడిన మొదటి కమిటీ , మరియు బ్యాంకులోని మరో ఇద్దరు సీనియర్ అధికారులు తప్పనిసరిగా ఉద్దేశపూర్వక ఎగవేత సాక్ష్యం పరిశీలించిన తర్వాత , ఉద్దేశపూర్వక ఎగవేత జరిగిందని నిర్ధారించిన తరువాత , సంబంధిత రుణగ్రహీతలకు మరియు ప్రమోటర్లు/పూర్తి సమయం డైరెక్టర్లకు వారి సమర్పణలను కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేయాలి. ఉద్దేశపూర్వక ఎగవేత వాస్తవాన్ని కారణాలతో నమోదు చేసే ముందు మొదటి కమిటీ సమర్పణలను పరిగణనలోకి తీసుకోవాలి. కమిటీ ఇది అవసరమని భావిస్తే , అది రుణగ్రహీత మరియు రుణగ్రహీత సంస్థ యొక్క ప్రమోటర్/పూర్తి సమయం

డైరెక్టర్ కు వ్యక్తిగత విచారణను కూడ అంధిచగలదు. రెండవ దశ ఏమిటంటే , మొదటి కమిటీ ఆదేశాలను సమీక్ష కమిటీ అని పిలువబడే మరొక కమిటీ సమీక్షిస్తుంది. ఈ విధంగా రుణగ్రహీతను ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా ప్రకటించే విధానం , రుణగ్రహీత ఖాతాను మోసపూరితమని వర్గీకరించడానికి మోసాలపై మాస్టర్ డైరెక్షన్ల కింద రూపొందించిన విధానానికి భిన్నంగా ఉంటుందని స్పష్టమవుతుంది. అయినప్పటికీ మోసాలపై ప్రధాన ఆదేశాలలో క్లాజ్ 8.12.1 ప్రకారం ఉద్దేశపూర్వక ఎగవేతదారులకు వర్తించే శిక్షార్హమైన నిబంధనలు మోసపూరిత రుణగ్రహీతలకు కూడా వర్తిస్తాయి. కాబట్టి, అయితే ఉద్దేశపూర్వక ఎగవేతదారుని ప్రకటించడానికి అవలంభించిన విధానం రుణగ్రహీత ఖాతాను మోసపూరితం అని వర్గీకరించడానికి ఊహించిన దానికంటే బిన్నంగా ఉంటుంది. వారు ఇలాంటి పరిణామాలను ఎదుర్కొంటారు. వాస్తవానికి , పైన పేర్కొనట్లుగా మోసాలపై మాస్టర్ డైరెక్షన్స్ కింద మోసపూరితమని వర్గీకరించబడిన రుణగ్రహీతల ఖాతాలు క్లాజ్ 8 .12.2 మరియు 8.12.3 లో పేర్కొన్న కొన్ని అదనపు పరిణామాలను ఎదుర్కొంటాయి. రెండు సర్క్యులర్ల నుండి వచ్చే పరిణామాలు ఒకేలా ఉన్నందున , రుణగ్రహీతను ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా ప్రకటించడం వల్ల కలిగే ప్రభావంపై జా డెవెలపర్స్ (పైన పేర్కొనబడినది/కేసులోని పరిశీలనలు ప్రస్తుత కేసుకు పూర్తిగా వర్తిస్తాయి. కోర్టుయొక్క పరిశీలనలు ఈ కింది విధంగా ఉన్నాయి.

> **24. ఏదేమైనా ఆర్టికల్ 19(1)(జి) ప్రస్తుత కేసు వాస్తవాలను ఆకర్షిస్తుందని మేము అభిప్రాయపడుతున్నాము. ఎందుకంటే ఒక వ్యక్తి ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా ప్రకటించబడిన క్షణం , వ్యాపారం కొనసాగించడానికి అతని ప్రాధమిక హక్కుపై ప్రభావం ప్రత్యక్షంగా మరియు తక్షణమే ఉంటుంది. ఈ కారణంగానే ఏ బ్యాంకు/ఆర్థిక సంస్థలు అదనపు సౌకర్యాలను మంజూరు చేయలేవు మరియు వ్యవస్థాపకులు/ప్రమోటర్లు ఐదేళ్లపాటు సంస్థాగత ఫైనాన్స్ నుండి నిషేధించబడతారు. బ్యాంకులు/ఆర్థిక సంస్థలు ఉద్దేశపూర్వక ఎగవేత దారుడి నిర్వహణను కూడా మార్చవచ్చు , మరియు ఉద్దేశపూర్వక ఎగవేతదారుడి ప్రమోటర్/డైరెక్టర్ ను ఏ ఇతర రుణగ్రహీత కంపెనీకి ప్రమోటర్ లేదా డైరెక్టర్ గా చేయలేదు. అదే విధంగా , దివాళా స్మృతి , 2016 లోని సెక్షన్ 29ఏ కింద , ఉద్దేశపూర్వక ఎగవేతదారుడు తీర్మానం దరఖాస్తుదారుగా కూడా దరఖాస్తు చేయలేడు. ఈ తీవ్రమైన పరిణామాల దృష్ట్యా , సవరించిన సర్క్యులర్ , ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సవరించిన సర్క్యులర్ సహేతుకంగా అర్థంచేసుకోవాలన్న విషయం స్పష్టమవుతోంది.**

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

**జా డెవెలపర్స్** (పైన పేర్కొనబడినది) కేసులో ఈ కోర్టు సహజ న్యాయసూత్రాలతో సమన్వయం చేయడం ద్వారా ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై మాస్టర్ సర్క్యులర్ను రూపొందించింది. ముఖ్యంగా , ఇది ఈ విధంగా నిర్దేశించబడింది (i) మొదటి కమిటీ తన ఆదేశాన్ని వీలైనంత త్వరగా రుణగ్రహీతకు ఇవ్వాలి ; (ii) రుణగ్రహీత, ఆ తరువాత, సమీక్షకు మొదటి కమిటీ ఆదేశానికి వ్యతిరేకంగా వ్రాతపూర్వక ప్రాతినిధ్యం దాఖలు చేయవచ్చు మరియు (iii) సమీక్ష కమిటీ రుణగ్రహీతకు అందించాల్సిన సహేతుకమైన ఉత్తర్వును జారీ చేయాలి.

42. మోసాలపై డైరెక్షన్స్ కింద రుణగ్రహీత ఖాతాను మోసపూరితం అని వర్గీకరించడం వాస్తవంగా రుణగ్రహీతకు పరపతి స్తంభనకు దారితీస్తుంది. అతను ఫైనాన్షియల్ మార్కెట్లు మరియు క్యాపిటల్ మార్కెట్ల నుండి ద్రవ్యసహాయం చేయబడకుండా నిషేధించబడ్డాడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జి) ప్రకారం వారి హక్కులను ఉల్లంఘించడంతోపాటు రుణగ్రహీతకు 'పౌర మరణం ' కు దారితీసే ఆర్థిక నిధుల సేకరణనుండి ప్రతిబంధకం ప్రాణాంతకం కావచ్చు. నిషేధించడం వల్ల ఒక వ్యక్తి లేదా సంస్థను వారి హక్కులు మరియు/లేదా ప్రత్యేకాధికారాలను వినియోగించుకోలేకుండా నిరోధిస్తుంది. కాబట్టి సహజ న్యాయసూత్రాల నిబంధనలను వర్తింపజేయడం మరియు నిషేధం యొక్క చర్యను కోరిన వ్యక్తిని వినడానికి అవకాశం ఇవ్వడం ప్రాధమికం. నిజానికి నిషేధించడమనేది రుణ గ్రహీతను క్రెడిట్ పొందకుండా బ్లాక్ లిస్ట్ చేయడంతో సమానం. బ్లాక్స్ లా డిక్షనరీ (బ్లాక్స్ లా డిక్షనరీ , 5వ ప్రచురణ (1979)లో 'బ్లాక్ లిస్ట్ ' అనే పదం ఈ క్రింది విధంగా నిర్వచించబడిందని వివరిస్తుంది.

> "జాబితాను సిద్ధం చేసినవారి లేదా అది ప్రసారం చేయడానికి ఉద్దేశించిన వారి వైపు నుండి ప్రత్యేక ఎగవేత , విరోధం లేదా శత్రుత్వం కోసం గుర్తించబడిన వ్యక్తుల జాబితా , ఒక ట్రేడ్ యూనియన్ దాని నిబంధనలకు అనుగుణంగా నిరాకరించే కార్మికులను "బ్లాక్ లిస్ట్ ' చేసినపుడు, లేదా దివాళా తీసిన లేదా నమ్మదగని వ్యక్తుల జాబితాను వాణిజ్య సంస్థ లేదా వాణిజ్య సంస్థ ప్రచురించినప్పుడు'
>
> (ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

అదే విధంగా, పి.రామనాధ అయ్యర్ లా లెక్సికాన్ (పి.రామనాథ్ అయ్యర్ దీలా లెక్సికాన్: ది ఎన్సైక్లోపీడిక్ లా డిక్షనరీ' (1997 ప్రచురణ) "బ్లాక్ లిస్ట్" అనే పదాన్ని ఈ క్రింది విధంగా నిర్వచించింది.

> "బ్లాక్ లిస్ట్ అనేది ప్రజలను లేదా ప్రజలలో కొంత వర్గాన్ని హెచ్చరించే వ్యక్తులు లేదా సంస్థల జాబితా క్రెడిట్ కు అనర్హులైన వ్యక్తుల జాబితా లేదా ఎవరితోనైనా ఒప్పందాలు చేసుకోవడమనేది మంచిది కాదు. అందువల్ల స్టాక్ ఎక్స్చేంజ్ (సరకుల వినిమయ స్థానం) లోని ఎగవేతదారుల అధికారిక జాబితా బ్లాక్ లిస్ట్ చట్టబద్ధమైన కారణం లేకుండా అటువంటి బ్లాక్ లిస్ట్ లో ఒక వ్యక్తి పేరును ఉంచడం చర్య తీసుకోబడుతుంది మరియు అటువంటి జాబితా యొక్క తదుపరి ప్రచురణ నిషేధాజ్ఞ ద్వారా నిరోధించబడుతుంది."
>
> (ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

43. బ్లాక్ లిస్ట్ అనగా ( i) వాణిజ్యపరమైన ఏజెన్సీ లేదా వాణిజ్య సంస్థ ప్రచురించిన దివాలా కోర్టు లేదా నమ్మదగని వ్యక్తుల జాబితా ; మరియు ( ii) రుణానికి అనర్హులైన లేదా ఎవరితో ఒప్పందాలు చేసుకోవడం మంచిది కాదో ఆవిధమైన వ్యక్తుల జాబితా. ఇదే వ్యక్తులు ఇతర బ్యాంకుల్లో మోసాలు చేయకుండా నిరోధించడానికి మాత్రమే కాకుండా , ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నీతినియమాలు లేని రుణగ్రహీతలతో వ్యవహరించకుండా బ్యాంకులను నిషేధించడానికి కూడా రుణగ్రహీతలను సంస్థాగత ఆర్థిక సహాయం పొందకుండా నిరోధించడం అవసరమని ఆర్.బి.ఐ, రుణదాత బ్యాంకులు ఈ కోర్టుకు సమర్పించాయి. క్లాజ్ 8.12.1 కింద రుణ గ్రహీతను తొలగించడం అనేది రుణగ్రహీతను నమ్మదగని మరియు బ్యాంకుల ద్వారా రుణానికి అనర్హుడు అని బ్లాక్ లిస్ట్ చేయడంతో సమానం. ఒక వ్యక్తిని బ్లాక్ లిస్ట్ లో పెట్టడానికి ముందు విచారణకు అవకాశం కల్పించాలని ఈ కోర్టు స్థిరంగా పేర్కొంది.

44. **ఎరుసియన్ ఎక్విప్మెంట్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్** [(1975) 1 యస్ సి సి 70] కేసులో ఈ కోర్టు ముందున్న సమస్య ఏమిటంటే , ఒక వ్యక్తిని ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ లో ఉంచడానికి ముందు వినవలసిన నోటీసుకు అర్హత ఉందా బ్లాక్ లిస్ట్ చేయబడిన వ్యక్తి యొక్క హక్కులను ప్రభావితం చేస్తుంది కాబట్టి , న్యాయమైన వ్యవహారం యొక్క ప్రాథమిక అంశాలు అటువంటి వ్యక్తికి విచారణకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఈ కోర్టు పేర్కొంది.

> 20. బ్లాక్ లిస్టింగ్ అనేది లాభాల ప్రయోజనాలకోసం ప్రభుత్వంతో చట్టబద్ధమైన సంబంధంలోకి ప్రవేశించే హక్కు మరియు ప్రయోజనంనుండి ఒక వ్యక్తిని నిరోధించే ప్రభావాన్ని కలిగి ఉంటుంది. బ్లాక్ లిస్టింగ్ క్రమం ద్వారా వైకల్యం సృష్టించబడుతుందనే వాస్తవం సంబంధిత అధికారం లక్ష్యాత్మక సంతృప్తిని కలిగి ఉంటుందని సూచిస్తుంది. న్యాయమైన వ్యవహారం యొక్క ప్రాథమిక అంశాలు ఏమిటంటే , సంబంధిత వ్యక్తిని బ్లాక్ లిస్ట్ లో ఉంచడానికి ముందు అతని కేసును వినడానికి అవకాశం ఇవ్వాలి."

45. జోసెఫ్ విలంగందన్ వర్సెస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ [(1978) 3 యస్ సి సి 36] కేసులో ఇద్దరు న్యాయమూర్తుల ముందు ఉన్న సమస్య , వినిపించే అవకాశం ఇవ్వకుండా ఒక ప్రభుత్వ కాంట్రాక్టర్ ప్రభుత్వంతో తదుపరి ఒప్పందాన్ని కోరుకోకుండా నిషేదించడానికి సంబంధించినది. అక్కడ నోటీసులోని సంబంధిత వాక్యం ఈ క్రింది విధంగా ఉంది.

> "అందువల్ల మీరు కారణం చూపవలసిందిగా అభ్యర్ధించబడ్డారు. మిమ్మల్ని ఎగవేతదారుగా నిషేధించిన తర్వాత ఇతర ఏజన్సీల ద్వారా మీ ప్రమాదం మరియు నష్టంతో పనిని ఎందుకు ఏర్పాటు చేయకూడదు.."
>
> (ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

ప్రతిపాదిత నిషేద చర్యకు వ్యతిరేకంగా ప్రాతినిధ్యం వహించడానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాంట్రాక్టర్ కు తగిన అవకాశాన్ని ఇచ్చి ఉండాల్సిందని ఈ కోర్టు **ఎరుసియన్ ఎక్విప్మెంట్ అండ్ కెమికల్స్ లిమిటెడ్** (పైన పేర్కొనబడిన) కేసులో న్యాయసూత్రాన్ని వర్తింపచేసింది.

46. **రఘునాథ్ ఠాకూర్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్** [(1989) 1 యస్ సి సి 229] కేసులో ఈ కోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం, బ్లాక్ లిస్టింగ్ చేయడంవల్ల పౌర పరిణామాలు ఉంటాయి కాబట్టి సహజ న్యాయ సూత్రాల నిబంధనలను అనుసరించిన తర్వాతే బ్లాక్ లిస్టింగ్ ఉత్తర్వు జారీ చేయాలని పేర్కొంది:

> "4.[.] ప్రత్యేకంగా నోటీసు ఇవ్వాల్సిన అవసరం లేదనే ప్రతివాది వాదనకు సంబంధించినంత వరకు అది సరైనదే. కానీ పౌర పరిణామాలను కలిగి ఉన్న ఏదైనా ఉత్తర్వు సహజ న్యాయసూత్రాలను అనుసరించిన తర్వాతే ఆమోదించబడాలి అనేది న్యాయశాస్త్ర నియమం. వ్యాపార సంస్థలకు సంబంధించి ఏ వ్యక్తిని అయిన బ్లాక్ లిస్ట్ చేయడం అనేది ఏ సందర్భంలోనైనా సంబంధిత వ్యక్తి యొక్క భవిష్యత్తు వ్యాపారంపై పౌర పరిణామాలు ఉంటాయని గ్రహించాలి. నియమాలు ఆ విధంగా వ్యక్తపరచనప్పటికీ , ఇది ప్రాథమి సూత్రం. ఏదైనా ఉత్తర్వు ద్వారా ప్రభావితమైన పార్టీలు ఆ ఉత్తర్వుకు వ్యతిరేకంగా వాదనలు వినిపించే హక్కు ఉండాలనే ప్రాథమిక నియమం. [...]

47. **గూర్ఖా సెక్యూరిటీ సర్వీసెస్ వర్సెస్ గవర్నమెంట్ (ఎన్ సి టి ఆఫ్ ఢిల్లీ)** [(2014) 9 యస్ సి సి 105] కేసులో , ఈ కోర్టు ముందున్న సమస్య , నోటీసును బ్లాక్ లిస్ట్ చేయడానికి ముందు అందించాల్సిన షోకాజ్ నోటీసు యొక్క రూపం మరియు విషయానికి సంబంధించినది. ఈ కోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఒక వ్యక్తిని బ్లాక్ లిస్ట్ చేయాలన్న ఉత్తర్వు కళంకితమైనదని అభిప్రాయపడింది. సంబంధిత పరిశీలన క్రింద పేర్కొనబడింది:

> 16. బ్లాక్ లిస్టింగ్ కు ముందు షోకాజ్ నోటీసు ఇవ్వాల్సి రావడం పార్టీలలో సాధారణ విషయం. ఈ విషయంలో శాసనం దృఢంగా ఉంది మరియు అది ఎక్కువ విపులీకరణం కూడా కోరదు. బ్లాక్ లిస్టింగ్ లో చర్య తీసుకోవాలనుకునే వ్యక్తికి అవకాశం ఇవ్వడం ద్వారా సహజ న్యాయసూత్రాల నిబంధనలను పాటించాల్సిన అవసరం వెనుక సరైన మరియు బలమైన హేతుబద్ధత ఉంది. బ్లాక్ లిస్టింగ్ లో అనేక పౌర సంబంధ మరియు/లేదా చెడు పరిణామాలు అనుసరిస్తాయి. ఇది బ్లాక్ లిస్టింగ్ ఆర్డర్ లో చేర్చబడిన వ్యక్తికి 'పౌర మరణం' అని వర్ణించబడింది. అటువంటి ఉత్తర్వు కళంకిత స్వభావంతో కూడుకుని ఉంటుంది మరియు అటువంటి వ్యక్తిని ప్రభుత్వ టెండర్లలో పాల్గొనకుండా నిషేధిస్తుంది , అనగా , ప్రభుత్వ కాంట్రాక్టుల నిర్ణయంనుండి అతన్ని నిరోధిస్తుంది.
>
> (ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

48. రుణగ్రహీత ఖాతాను మోసపూరితం అని వర్గీకరించడంవలన వ్యాపార ప్రయోజనం కోసం రుణగ్రహీత సంస్థాగత ద్రవ్య సహాయం పొందకుండా నిరోధించే ప్రభావాన్ని కలిగి ఉంటుంది. రుణగ్రహీత యొక్క వ్యాపారం యొక్క భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నందున ఇది గణనీయమైన పౌర పరిణామాలనుకూడ కలిగిస్తుంది. అందువల్ల సహజ న్యాయసూత్రాల నిబంధనలలోని క్లాజ్ 8.12.1 కింద సంస్థాగత ద్రవ్యసహాయాన్ని పొందకుండా రుణగ్రహీతను నిషేధించే ముందు విచారణకు అవకాశం ఇవ్వడం అవసరం. మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలో ఒక ఖాతాను మోసపూరితమని వర్గీకరించే చర్య రుణగ్రహీత యొక్క వ్యాపారం మరియు విశ్వసనీయతను మాత్రమే కాకుండా, కీర్తి ప్రతిష్టాల హక్కునుకూడా ప్రభావితం చేస్తుంది.

49. **స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర వర్సెస్ పబ్లిక్ కన్సర్న్ ఫర్ గవర్నెన్స్ ట్రస్ట్**[(2007) 3 యస్ సి సి 587] కేసులో ఈ కోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఒక వ్యక్తియొక్క ప్రతిష్ట హక్కును ప్రభావితం చేసే ఏ అధికారం తీసుకున్న నిర్ణయం అయినా పౌర పరిణామాలను కలిగి ఉంటుందని పేర్కొంది. అందువల్ల , అటువంటి పరిస్థితులలో సహజ న్యాయ సూత్రాల నిబంధనలు అమలులోకి వస్తాయి. ఒక వ్యక్తి వ్యక్తిగత ప్రతిష్టను ప్రతికూలంగా ప్రభావితం చేసే అధికారంయొక్క ఏదైనా ఉత్తర్వు లేదా నిర్ణయం సహజ న్యాయ సూత్రాల నిబంధనలను అనుసరించిన తర్వాత తప్పనిసరిగా తీసుకోవాలని కోర్టు పేర్కొంది.

> "41. అందువల్ల ఒకరి ప్రతిష్టను కలిగి ఉండటానికి మరియు కాపాడుకోవడానికి ఒకరికి హక్కు ఉందని మరియు దానిని రక్షించుకునే హక్కు కూడా ఉందని స్పష్టంగా తెలుస్తుంది. శాసనం ప్రకారం తన విధులను నిర్వర్తించే ఏ అధికారం అయినా , అతనిపై ప్రతికూలంగా ప్రభావితం చూపే వ్యక్తిగత ప్రతిష్ట కు దారి తీసిన పక్షంలో ఈ విషయంలో తన

> అభిప్రాయం చెప్పడానికి అవకాశం కల్పించాలి. అటువంటి పరిస్థితులలో , ప్రతికూలంగా వ్యాఖ్యానించే ముందు సహజ న్యాయసూత్రాల రక్షణను కలిగి ఉండటానికి ఒక వ్యక్తియొక్క హక్కు చట్టబద్ధంగా గుర్తిచబడుతుంది. మరియు దాని ఉల్లంఘన న్యాయ సమీక్షయొక్క పరిశీలనను భరించాల్సి ఉంటుంది".

50. మోసాలపై మాస్టర్ డైరెక్షన్లు చట్టబద్ధమైన నిబంధన మరియు ఆర్థిక విధానంపై నిర్ణయానికి సమానంగానే ఉన్నాయనే మరియు దీనికి ఒక స్థాయి గౌరవం ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందనే వారలకు బలం చేకూర్చేందుకు ఆర్.బి.ఐ , మరియు రుణదాత బ్యాంకులు **పీరిఎస్స్ జనరల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, [(1992) 2 యస్ సి సి 343], జోసెఫ్ కురువీల్లా వెల్లుకన్నెల్ వర్సెస్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా [ఏ ఐ ఆర్ 1962 యస్.సి.సి 1371] మరియు ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వర్సెస్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** [(2020)10 యస్.సి.సి.274) కేసులపై ఆధారపడ్డాయి.

51. మోసాలపై ప్రధాన ఆదేశాలు జారీ చేయగల ఆర్.బి.ఐ సామర్ధ్యం ఈ అప్పీళ్లలో వివాదాస్పదమైన అంశం కాదు. ఆర్.బి.ఐ దాని అంచనా ప్రకారం బ్యాంకింగ్ కంపెనీలో సరైన నిర్వహణను నిర్ధారించడానికి ప్రజా ప్రయోజనల కోసం ఆర్థిక చర్యలను నిర్ణయించే మరియు రూపొందించే అధికారం కలిగి ఉంది. అయితే విషయం ఏమిటంటే , బ్యాంకింగ్ కంపెనీల ఆరోగ్యాన్ని కాపాడుకునే నిర్ణయాన్ని అమలు చేయడం అనేది చట్టబద్ధంగా ఉండాలి. రుణగ్రహీత ఖాతాను మోసపూరితం అని వర్గీకరించడంపై అనుసరించే పౌర పరిణామాలు తీవ్రమైనవి మరియు రుణగ్రహీత ప్రయోజనాలకు ప్రతికూలమైనవి. నిస్పాక్షిక వ్యవహార నియమాల దృష్ట్యా మోసాలపై మాస్టర్ డైరెక్షన్స్ కింద నిర్దేశించిన విధానానికి అనుగుణంగా ఖాతాను మోసపూరితంగా వర్గీకరించే ముందు రుణ గ్రహీతకు తన వాదనను వినిపించే అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

## డి.3. ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ మినహాయింపు లేదు.

52. మోసాలపై ప్రధాన ఆదేశాలు వినే హక్కును పరోక్షంగా సూచిస్తున్నాయని ఆర్.బి.ఐ , రుణదాత బ్యాంకులు వాదించాయి. మోసాలపై మాస్టర్ డైరెక్షన్ ల యొక్క లక్ష్యం ఇతర బ్యాంకులను అప్రమత్తం చేయడానికి మరియు క్రిమినల్ ప్రొసీడింగులను ప్రారంభించడానికి మోసాల కేసులను సకాలంలో గుర్తించి నివేదించడాన్ని నిర్ధారించడం. ఈ ఆదేశాలు మోసపూరిత చర్యలకు పాల్పడిన తృతీయ పక్షానికి

విన్నవించుకునే అవకాశాన్ని పరిశీలిస్తాయి , కానీ రుణగ్రహీతకు విన్నవించుకునేందుకు వీలుగా నిబంధనలు స్పష్టపరచవు. అందువల్ల , రుణగ్రహీతలు విన్నవించుకోవడాన్ని అవసరమైన అంత సూచనల ద్వారా మినహాయించబడాలని కోరారు.

53. మోసాలపై మాస్టర్ డైరెక్షన్ లు రుణగ్రహీతల ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించే చర్యకు ముందు వారిని వినే హక్కును స్పష్టంగా మినహాయించవు. సహజ న్యాయసూత్రాల నిబంధనలను శాసనం లేదా సూచన ప్రకటనలో చదవవచ్చు , ఇక్కడ ఆమోదించబడిన ఉత్తర్వుల ద్వారా హక్కులు మరియు ప్రయోజనాలను ప్రభావితం చేసే అవకాశం ఉన్న పార్టీకి విచారణ అవకాశాన్ని మంజూరు చేయడంపై అది మౌనంగా ఉంటుంది.

54. **స్వదేశీ కాటన్ మిల్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా** [(1981) 1 యస్ సి సి 664] కేసులో ఈ కోర్టులోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పులో పరిశ్రమల (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం , 1951 [(ఐ.డి.ఆర్ యాక్ట్ , 1951] లోని సెక్షన్ 18-ఏ ఏ (1)(ఏ) కింద ఒక పారిశ్రామిక సంస్థ నిర్వహణను చేపట్టడానికి ముందు కేంద్ర ప్రభుత్వం ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ యొక్క అవసరాలను పాటించాల్సిన అవసరం ఉందా లేదా అనేది సమస్య. ఆర్ ఎస్ సర్కారియా, జే తనతోపాటు డి ఏ దేశాయ్ జే తో కూడిన మెజారిటీ తరపున తీర్పునిస్తూ, ఈ క్రింది న్యాయసూత్రాలను నిర్దేశించారు.

> 44. సంక్షిప్తంగా , సాధారణ సూత్రం-ఏకరీతి దరఖాస్తుయొక్క సంపూర్ణ నియమానికి భిన్నంగా ఒక శాసనం నిబంధనల ప్రకారం, ముందస్తు విచారణ నియమాన్ని మినహాయించకపోయినా, గుణాగుణాలపై అసలు ఉత్తర్వు యొక్క పూర్తి సమీక్షకు సమానమైన నిర్ణయాత్మక విచారణను పరిశీలిస్తే, అప్పుడు అటువంటి శాసనం నిర్ణయానికి ముందస్తు దశలో ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ నియమాన్ని మినహాయించినట్లుగా భావించబడుతుంది. దీనికి విరుద్ధంగా , ప్రభావిత వ్యక్తికి ముందస్తు నిర్ణయాత్మక విచారణకు సంబంధించి అధికారాన్ని అందించే శాసనం నిశ్శబ్దంగా ఉన్నా మరియు అధికారం తీసుకున్న పరిపాలన నిర్ణయంలో తీవ్రమైన స్వభావం గల పౌర పరిణామాలు ఉన్నా, మరియు ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా గుణగుణాలపై పూర్తి సమీక్ష లేదా అప్పీల్ అందించబడకపోతే కోర్టులు అటువంటి శాసనాన్ని నిర్ణయాత్మక దశలో ఉన్న దాని అన్నీ అధికారిక ఉచ్చులు మరియు ఆలస్య లక్షణాల యొక్క కనీస విచారణను కూడా తొలగించే బాధ్యతను మినహాయించినట్లు భావించడానికి చాలా విముఖంగా ఉంటాయి. ఆచరణాత్మకంగా చూస్తే తప్ప, ఇది పరిపాలన పురోగతిని స్తంభింపజేస్తుంది లేదా అత్యంత

> సత్వర అవసరాన్ని నిరాశపరుస్తుంది. సంక్లిష్టంగా , నిష్పాక్షిక వ్యవహారం యొక్క ఈ నియమాన్ని "తప్పనిసరి అవసరం ఉన్న చాలా అసాధారణమైన పరిస్థితులలో తప్ప తొలగించబడకూడదు". పరిస్థితుల మార్పులతో సాధ్యమైనంత మేర ఈ మౌలిక నియమాన్ని రక్షించడానికి కోర్టు అన్ని ప్రయత్నాలు చేయాలి. కానీ, భగవతి, జే. మాటలను గుర్తు చేసుకోవాలంటే , దాని యొక్క ప్రధాన అంశం , అనగా బాధిత వ్యక్తికి వినిపించే సహేతుకమైన అవకాశం ఉండాలి మరియు వినిపించడమనేది వాస్తవమైనదిగా ఉండాలి తప్ప నిరర్ధక ప్రజా సంబంధాల అభ్యాసంలా కాదు.
>
> (ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

55. **స్వదేశీ కాటన్ మిల్స్** (పైన పేర్కొనబడినది) కేసులో ఈ కోర్టుముందు పరిశీలించవలసిన ప్రధాన అంశం ఏమిటంటే "తక్షణ చర్య" అనే పదబంధాన్ని ఉపయోగించడం అనేది ఐ డి ఆర్ చట్టం సెక్షన్ 18-ఏ ఏ (1) (ఏ) కింద అవసరమైన "ఆడి ఆల్టేరమ్ పార్టెమ్" నియమంయొక్క వినియోగాన్ని పరోక్షంగా మినహాయించింది. "తక్షణ చర్య" పదబంధ వ్యక్తీకరణ, చట్టంయొక్క మొత్తం సందర్భం, ఉద్దేశ్యం మరియు కారణాల దృష్ట్యా, ముందస్తు విచారణ అవసరాన్ని మినహాయించే ఉద్దేశ్యాన్ని ఉపయోగించడం అనేది ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ నియమనికి కట్టుబడి ఉండాల్సిన బాధ్యను మినహాయించదని కోర్టు పేర్కొంది.

> 77. రెండవ కారణం – ఇది దాదాపుగా మొదటి దశ "తక్షణ చర్య అవసరం" అనే పదబంధంలో "తక్షణం" అనే పదాన్ని ఉపయోగించడం వలన , ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ నియమంయొక్క ముందస్తు దరఖాస్తును తప్పనిసరిగా మరియు కచ్చితంగా మినహాయించదు, అంటే తక్షణ చర్య లేదా ఆవశ్యకత అనేది ఉత్పత్తి తగ్గుదలపై ప్రతికూల ప్రభావం చూపే సంభావ్యతతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉన్న పరిస్థితి వాస్తవం. మరియు, అటువంటి సంభావ్యత మరియు దానిని నివారించడానికి చర్యయొక్క ఆవశ్యకత, డిగ్రీలో చాలా తేడా ఉండవచ్చు. పదాలు "భంగపరిచే అవకాశం ఉంది. సెక్షన్ 18-ఎ ఎ (1) (ఎ)లో ఉపయోగించిన ఉత్పత్తి , ఊహించిన సంఘటన జరిగే అవకాశం ఆసన్నమైన చోట నుండి సమీప భవిష్యత్తులో ఎపుడైనా జరుగుతుందని సహేతుకంగా అంచనా వేయబడే వరకు విస్తృత పరిస్థితులను అర్థం చేసుకోవడానికి తగినంత అనువైనవి. ఉత్పతిలో తగ్గుదలను నివారించడానికి మరియు దాని ఫలితంగా ప్రజా ప్రయోజనాలకు హాని కలిగించకుండా నిరోధించడానికి సెక్షన్ 18- ఎ ఎ (1) (ఎ) కింద చర్య తీసుకున్నపుడు , బేషరతుగా ఆలస్యం లేకుండా , తీవ్రమైన అత్యవసర పరిస్థితులు అరుదుగా ఉంటాయి. చాలా సందర్భాల్లో , అత్యవసరత అంత తీవ్రంగా

లేనపుడు, తొందరపాటు మరియు వినికిడి యొక్క పోటీ వాదనల మధ్య సర్దుబాటు చేయడం మరియు సమతుల్యతను సాధించడం ఆచరణీయమైనది.

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

సెక్షన్ 18 ఎఎ (1)(ఎ) కింద కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అధికారం చాలా విస్తృతమైనది మరియు యాజమానుల హక్కులు మరియు ప్రయోజనాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది కాబట్టి ఒక సంస్థ యజమాని నిర్ణయానికి ముందస్తు దశలో న్యాయమైన విచారణకు అర్హుడని సర్కారియా జె. అభిప్రాయపడ్డారు.

56. **మంగీలాల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్** [(2004) 2 యస్ సి సి 447] కేసులో ఈ విషయంలో మౌనంగా శాసనం ఉన్నప్పటికీ సహజ న్యాయ సూత్రాల నిబంధనలను పాటించాల్సిన అవసరం ఉందని ఈ కోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం పేర్కొంది. మరో మాటలో చెప్పాలంటే, పార్టీల గణనీయమైన హక్కులు ప్రభావితమైనపుడు సహజ న్యాయసూత్రాల నిబంధనలను పాటించాల్సిన అవసరాన్ని సూచించడానికి చట్టబద్ధమైన మౌనం పాటించాలి.

> 10. ఒక శాసనం నిశ్శబ్దంగా ఉండి , చట్టం లేదా దానికింద రూపొందించిన నిబంధనలలో సానుకూల పదాలు లేనప్పటికీ , జారీ చేయగల ఆదేశాల ద్వారా హక్కులు మరియు ప్రయోజనాలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్న పార్టీలను వినవలసిన అవసరాన్ని వివరించడంలో తప్పు ఏమీ ఉండదు. మరియు శాసనం వేరే విధంగా అందించినట్లయితే తప్ప , నిర్ణయం తీసుకునే ముందు న్యాయమైన విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉంది. దీనికి విరుద్ధంగా స్పష్టమైన ఆదేశం ఉంటే తప్ప , సహజ న్యాయ సూత్రాల నిబంధనలను శాసనం యొక్క చలరహిత అంతరాలలోకి చదవబడాలి. లిటిగెంట్ యొక్క డిఫెన్స్ లేదా స్టాండ్ యొక్క ప్రదర్శనను మినహాయించడానికి ఎటువంటి ప్రక్రియ లేదా విధానాన్ని అనుమతించకూడదు. విధానపరమైన చట్టాలలో నిబంధన లేకపోయిన న్యాయపరమైన లేదా పాక్షిక– న్యాయపరమైన స్వభావం గల ప్రతి ట్రిబ్యునల్ కోర్టులో వారి విధులను మెరుగ్గా మరియు సక్రమంగా నిర్వర్తించేలా చూడటానికి సహజ న్యాయం మరియు న్యాయమైన వ్యవహారం యొక్క అవసరాలను సాధించడానికి అవసరమైన పద్ధతులను అవలంబించడానికి అధికారం ఉంటుంది. ఒక నిర్దిష్ట పరిస్థితిలో ఆ విషయంలో స్పష్టమైన నిబంధన ద్వారా దాని దరఖాస్తు యొక్క పరిధితో సంబంధం లేకుండా ప్రక్రియ ప్రధానంగా సహజ న్యాయసూత్రాల నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. ఇది ఎల్లపుడూ ప్రతిష్టాత్మకమైన

సూత్రంగా ఉంది. సహజ న్యాయ సూత్రాల నిబంధనలను గురించి శాసనం మౌనంగా ఉన్నచోట, పార్టీల గణనీయమైన హక్కులు గణనీయంగా ప్రభావితమయ్యే సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా ఉండటాన్ని సూచించడానికి అటువంటి చట్టబద్ధమైన మౌనం తీసుకోబడుతుంది. స్పష్టమైన అధిశాసనం పదాలు అవసరమైన ఉద్దేశం ద్వారా మినహాయించబడకపోతే సహజ న్యాయ యొక్క అనువర్తనం ఊహాత్మకమైనదిగా మారుతుంది. న్యాయాన్ని పొందడం లేదా న్యాయాన్ని ఉల్లంఘించడాన్ని నివారించడం దీని లక్ష్యం. సహజ న్యాయసూత్ర నిబంధనలు చట్టాన్ని భర్తీ చేయవు. కానీ దానికి అనుబంధంగా ఉంటాయి. ఈ నియమాలు చెల్లుబాటు అయ్యే ఏ చట్టం పరిధిలోకి రాని ప్రాంతాలలో మాత్రమే పనిచేస్తాయి. అవి అంతానికి ఒక సాధనం మాత్రమే అంతం కాదు.[.]

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

57. పైన పేర్కొన్న చట్టపరమైన వైఖరికి ప్రతిగా , ఆర్.బి.ఐ మరియు రుణదాత బ్యాంకులు సత్వర లేదా అత్యవసర చర్య అవసరం ఉన్న సందర్భాల్లో సహజ న్యాయసూత్రాల నిబంధనలను మినహాయించవచ్చని వధించాయి. మద్దతుగా ఆర్.బి.ఐ మరియు బ్యాంకులు **అజిత్ కుమార్ నాగ్ వర్సెస్ జనరల్ మేనేజర్ (పి జె) ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ [(2005) 7 యస్ సి సి 764] కేసుపై ఆధారపడ్డాయి. ఇది యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ తులసీరాం పటేల్** [(1985) 3 యస్ సి సి 398] కేసులో ఈ కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పుపై ఆధారపడింది. తులసీరాం పటేల్ [పైన పేర్కొనబడినది] కేసులో , అటువంటి హక్కును అనుమతించడం అనేది సత్వర చర్య తీసుకోవడానికి ఆటంకం కలిగేస్తే ముందస్తు నోటీసు ఇచ్చే హక్కును మరియు వినిపించే అవకాశాన్ని మినహాయించ బడవచ్చని ఈ కోర్టు అభిప్రాయబడింది.

101.[.] అది ఆల్టేరమ్ పార్టెమ్ నియమనికి సంబంధించినంతవరకు , ఇంగ్లండ్ మరియు భారతదేశంలో, రెండింటిలోను ముందస్తు నోటీసుకు హక్కు మరియు ఉత్తర్వు జారీ చయబడటానికి ముందు వినడానికి అవకాశం ఉన్న చోట , సత్వర చర్య తీసుకోవడాన్ని అడ్డుకుంటుంది. సత్వర చర్య అటువంటి హక్కును మినహాయించవచ్చు. తీసుకోవలసిన చర్యయొక్క స్వభావం, దాని లక్ష్యం మరియు ఉద్దేశ్యం మరియు సంబంధిత చట్టబద్ధమైన నిబంధనల పథకం దాని మినహాయింపుకు హామీ ఇచ్చే చోట కూడా ఈ హక్కును మినహాయించవచ్చు. లేదా దిగుమతి చేసుకోవడం పరిపాలన ప్రక్రియను స్తంభింపజేసే ప్రభావాన్ని కలిగి ఉంటే లేదా సత్వర అవసరం లేదా చర్య తీసుకోవలసిన ఆవశ్యకత అవసరమైతే ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ నియమాన్ని అమలు చేయలేము.[.]

58. రుణగ్రహీతలు మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలోని క్లాజ్ 8.9.6 పై ఆధారపడ్డారు. దీని ప్రకారం ఒక వ్యక్తి బ్యాంకు మోసాలను గుర్తించడంనుండి జె.ఎల్.ఎఫ్ ద్వారా మోసాలను ప్రకటించడం వరకు మొత్తం ప్రక్రియను ఆరు నెలల్లో పూర్తిచేయాలి. క్లాజ్ 8.9.6 ఈ విధంగా స్పష్టీకరిస్తుంది:

> "8.9.6 మొత్తం ప్రక్రియను పూర్తి చేయడానికి అనుతించబడిన మొత్తం సమయం మొదటి సభ్య బ్యాంకు ఖాతాను సి ఆర్ ఐ ఎల్ సి ప్లాట్ఫారమ్ లో ఆర్ ఎఫ్ ఏ లేదా మోసపూరితం అని నివేదించిన తేదీ నుండి పూర్తి ఆరు నెలల సమయం అనుతించబడినట్లుగా అని గమనించవచ్చు.

59. **కె ఐ షేఫర్డ్ వర్సెస్ ఉనియన్ ఆఫ్ ఇండియా**[(1987) 4 యస్ సి సి 431)] కేసులో ఆర్ బి ఐ ద్వారా రూపొందించబడిన విలీనీకరణ పథకాల చెల్లుబాటును నిర్ణయించడానికి ఈ కోర్టును అబ్యర్ధించారు. దీని కింద మూడు ప్రైవేట్ బ్యాంకులను జాతీయం చేసిన బ్యాంకులతో విలీనం చేయబడ్డాయి. విలీనం సమయంలో, ప్రైవేట్ బ్యాంకులకు చెందిన కొంతమంది ఉద్యోగులు ఉద్యోగాల నుండి మినహాయించబడ్డారు. వారిపై చెడు నడవడి ఆరోపణలు దృష్ట్యా బదిలీ చేయబడిన బ్యాంకులు వారి సేవలను పరిగణనలోకి తీసుకోలేదు. విలీనీకరణ యొక్క మొత్తం ప్రక్రియను చట్టబద్ధంగా 6 నెలల్లోపు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ , బాధిత ఉద్యోగులకు విచారణ అవకాశాన్ని కల్పించడానికి పేర్కొన ఈ కాలపరిమితి అవకాశం కల్పింస్తుందని ఈ కోర్టు అభిప్రాయపడింది.

> 15. [.] కాలపరిమితి కారణంగా అవసరమైన సూచనల ద్వారా సహజ న్యాయసూత్రాల నిబంధనలు తొలగించబడ్డాయని పేర్కొనడానికి కేసు వాస్తవాలలో ఎటువంటి సమర్ధన ఉన్నట్లుగా మేము భావించడంలేదు. మరోవైపు , చట్టంద్వారా పరిమితం చేయబడిన సమయం పథకం ఖరారు కావడానికి ముందు ఉద్దేశించిన మినహాయించబడిన ఉద్యోగులకు విస్తరించే అవకాశాన్ని కల్పిస్తుందని మేము అభిప్రాయపడుతున్నాము , తద్వారా ఉద్యోగులలో ఒక వర్గాన్ని ఉద్యోగంనుండి తొలగించే ముందు పరిస్థితికి అనుగుణంగా విచారణ జరుపబడుతుంది.

60. **స్వదేశీ కాటన్ మిల్స్** (పైన పేర్కొనబడినది) మరియు **కె ఐ షేఫర్డ్** (పైన పేర్కొనబడినది) కేసులలో ఈ కోర్టు వెలువరించిన నిర్ణయం పరిస్థితి యొక్క ఆవశ్యకత సందర్భోచితమైనదని నిరూపిస్తుంది. క్రమబద్ధమైన నిశ్శబ్దాన్ని ఎదుర్కొన్నపుడు కోర్టు సహజ న్యాయసూత్రాల నిబంధనలను చదవడానికి అనుకూలంగా ఉండాలి. ఏదైనా మినహాయింపు తప్పనిసరిగా సాధ్యమైనంత ఇరుకైన పరిమితులకే పరిమితం అయి ఉండాలి. ముందస్తు విచారణ అవసరాన్ని వర్తింపజేయడం అనేది మొత్తం ప్రక్రియను స్తంభింపజేసే ప్రభావాన్ని చూపే పరిస్థితులలో మాత్రమే మినహాయించబడుతుంది. పైన పేర్కొన్నట్లుగా ,

మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలోని క్లాజ్ 8.9.6 ఒక ఖాతాను మోసపూరితంగా వర్గీకరించే ప్రక్రియను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని భావిస్తుంది. మోసాలపై మాస్టర్ డైరెక్షన్స్ కింద అనుసరించిన విధానం, ఖాతాను మోసపూరితంగా వర్గీకరించే ముందు ఉద్దేశపూర్వకంగా చర్చించడానికి బ్యాంకులకు తగినంత సమయాన్ని అందిస్తుంది. ఈ వ్యవధిలో , బ్యాంకులు రుణ గ్రహీతలకు నోటీసు ఇవ్వవచ్చు మరియు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికలో కనుగొన్నవాటికి సంబంధించి వారి ప్రత్యుత్తరాన్ని మరియు ప్రాతినిధ్యాన్ని సమర్పించడానికి వారికి అవకాశం ఇవ్వవచ్చు. మోసాలపై మాస్టర్ డైరెక్షన్ ల క్రింద పరిశీలించిన విస్తృత కాలపరిమితులను పరిగణనలోకి తీసుకుని అలాగే అనుసరించిన విధానం యొక్క స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని , బ్యాంకులు ఋణగ్రహీతల ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించే ముందు వారి విచారణకు తగిన అవకాశాన్ని కల్పించడం సహేతుకంగా ఆచరణీయమైనది. **తులసీరాం పటేల్** (పైన పేర్కొనబడినది) కేసులో ఈ కోర్టు తీర్పులో పరిగణించిన మినహాయింపు వర్తించదు. ఎందుకంటే రుణగ్రహీతలకు విచారణకు అవకాశం ఇవ్వడం మోశాలపై మాస్టర్ డైరెక్షన్స్ ప్రకారం సత్వర చర్య తీసుకోవడాని ఆటంకం కలిగించదు.

61. ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక తయారీ సమయంలో రుణగ్రహీత పాల్గొనడానికి అనుమతించబడినందున మోసాలపై మాస్టర్ డైరెక్షన్ ల కింద సహజ న్యాయంయొక్క అవసరాన్ని ఇప్పటికే నెరవేర్చినట్లు ఆర్.బి.ఐ మరియు రుణదాత బ్యాంకులు సమర్పించాయి. మరోవైపు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక సమయంలో రుణగ్రహీతల భాగస్వామ్యాన్ని మాస్టర్ డైరెక్షన్లు స్పష్టంగా అందించడంలేదని రుణగ్రహీతలు సమర్పించారు. ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక తయారీ సమయంలో రుణగ్రహీతల నుండి ఇన్పుట్లను కోరడం సహజ న్యాయసూత్రాల నిబంధనల అవసరాలను తీర్చదని , ఎందుకంటే రుణగ్రహీతలను వాటిని మోసపూరితం అని వర్గీకరించే ముందు కూడా వినాలనికూడా సమర్పించారు.

62. **కేశవ్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా** [(1973) 1 యస్ సి సి 380] కేసులో కంపెనీ వ్యవహారాలపై పూర్తి దర్యాప్తు అయిన తర్వాత ఐ.డి.ఆర్ చట్టం , 1951 కింద ప్రభుత్వం కంపెనీని స్వాధీనం చేసుకునే అంశాన్ని ఈ కోర్టు పరిశీలిస్తోంది. ఆ నివేదికపై అధికార యంత్రాంగం నిర్ణయం తీసుకునే ముందు అడ్మినిస్ట్రేటివ్ అథారిటీ నియమించిన దర్యాప్తు సంస్థ నివేదికను సంబంధిత వ్యక్తికి అందుబాటులో ఉంచాలా వద్దా అనేదే సమస్య. ఒక సాధారణ సూత్రాన్ని నిర్దేశించాలని నిర్ణయించేటప్పుడు, ప్రతిపాదిత చర్య గురించి సమర్థవంతమైన ప్రాతినిధ్యం ఇవ్వడానికి సంబంధిత పక్షానికి దర్యాప్తు నివేదికను అందించాల్సిన పరిస్థితులు కొన్ని ఉండవచ్చని ఈ కోర్టు గమనించింది:

> 21. మా అభిప్రాయం ప్రకారం , దర్యాప్తు సంస్థయొక్క నివేదిక లేదా అడ్మినిస్ట్రేటివ్ అథారిటి ద్వారా నియమించబడిన ఇన్స్పెక్టర్ యొక్క నివేదికను ఆ నివేదికపై అధికారం నిర్ణయం తీసుకునే ముందు ఏ సందర్భంలోనైనా సంబంధిత వ్యక్తులకు అందుబాటులో ఉంచాలా అనే విషయముపై ఎటువంటి సాధారణ సూత్రాన్ని నిర్దేశించడం సాధ్యం కాదు. ఈ ప్రశ్నకు సమాధానం కూడా ఎల్లపుడూ కేసు వాస్తవాలు మరియు పరిస్థితులపై ఆధారపడి ఉండాలి. నివేదిక ఇవ్వకపోతే సంబంధిత పక్షం ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తీసుకునే లేదా తీసుకోవడానికి ప్రతిపాదిస్తున్న చర్య గురించి సమర్ధవంతమైన ప్రాతినిధ్యం ఇవ్వలేని కొని సందర్భాలు ఉండే అవకాశం లేదు. నివేదికను సమర్పించాలా వద్దా అనేది ప్రతి ఒక్క కేసులో ఆ కేసుయొక్క గుణగుణాలపై ఆధారపడి ఉండాలి. ప్రస్తుత కేసులో దర్యాప్తు కమిటీ నివేదికను తక్షణమే బహిర్గతం చేయకపోవడం అప్పీలుదారులకు ఎలాంటి పక్షపాతం కలిగించలేదనడంలో మాకు ఎటువంటి సందేహం లేదు.

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

63. **స్వదేశీ కాటన్ మిల్స్** (పైన పేర్కొనబడినది) కేసులో , ఒక కంపెనీకి వ్యతిరేకంగా సేకరించిన సాక్ష్యాలను వివరించడానికి మరియు ప్రతిపాదిత చర్య ఎందుకు తీసుకోకూడదో సూచించడానికి అవకాశం ఉందని ఈ కోర్టు పేర్కొంది.

> 85. ఈ వాదన సమర్ధవంతంగా ఉన్నట్లు కనిపించడం లేదు. మొదటిది, ఈ డాక్యుమెంటరీ సాక్ష్యం కంపెనీ అప్పుల్లో ఉందని మరియు దాని కొన్ని "యూనిట్ ల" ఆస్తులు ఆ రుణాలకు హామీగా ఊహించబడిందని లేదా తాకట్టు పెట్టబడిందని చూపిస్తుంది. ఒక అవకాశాన్ని ఇచ్చినట్లయితే, ఈ రుణభారం కారణంగా ఉత్పత్తి తగ్గిపోయే అవకాశం లేదని కంపెనీ వివరించి ఉండవచ్చు. ఇది సెక్షన్ 18ఏ –ఏ (1) (ఏ) కింద చర్య తీసుకునే ముందు ప్రభుత్వం సంతృప్తి చెందాల్సిన ముఖ్యమైన షరతులలో ఒకటి రెండవది , ఈ కేసు పరిస్థితులలో సహజ న్యాయసూత్రాల నిబంధన యొక్క నియమం ఏమిటంటే కంపెనీకి వ్యతిరేకంగా సాక్ష్యలను వివరించడానికి అవకాశం ఇవ్వడమే కాకుండా స్వాధీనం చేసుకునే ప్రతిపాదిత చర్య గురించి తెలియజేయడానికి మరియు దానిని ఎందుకు తీసుకోకూడదో సూచించడానికి కూడా అవకాశం ఇవ్వాలి.

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

64. ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ లో అనేక కోణాలు ఉన్నాయి. వీటిలో పక్షపాతంతో కూడిన ఉత్తర్వు జారీ చేయబడిన ఏ వ్యక్తికైనా నోటీసు ఇవ్వడం మరియు సేకరించిన సాక్ష్యం వివరించే అవకాశాన్ని అందించడం

వంటివి ఉన్నాయి. **తులసీరాం పటేల్** (పైన పేర్కొనబడినది) కేసులో ఈ కోర్టు ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ యొక్క విస్తృత వ్యాప్తిని వివరించింది.

> 96. ఈ అప్పీళ్లు మరియు రిట్ పిటిషన్లలో మనం ఆందోళన చెందుతున్న సహజ న్యాయంయొక్క నియమం అనగా ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ నియమం , దాని పూర్తి వ్యాప్తిలో అంటే , ఎవరిపై తన పక్షపాతానికి ఒక ఉత్తర్వు జారీ చేయబడుతుందో ఆ వ్యక్తికి అతనిపై ఆరోపణలు మరియు అభియోగాల గురించి తెలియజేయాలి , దానికి తన వివరణను సమర్పించే అవకాశం అతనికి ఇవ్వాలి, మౌఖికంగా లేదా డాక్యుమెంటరీ రెండింటిలోను సాక్ష్యాధారాలను తెలుసుకోవడానికి హక్కు కలిగి ఉండాలి , దీని ద్వారా విషయం అతనికి వ్యతిరేకంగా నిర్ణయించబడాలని ప్రతిపాదించబడింది. మరియు అతనికి వ్యతిరేకంగా ఉపయోగించబడే ఉద్దేశ్యంతో ఆధారపడిన పత్రాలను తనిఖీ చేయడానికి , అతనికి వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వాల్సిన సాక్షులను అతని సమక్షంలోనే విచారించడానికి మరియు వారిని క్రాస్ ఎగ్జామిన్ చేయడానికి హక్కు కలిగి ఉండటానికి మరియు అతని రక్షణలో మౌఖిక మరియు డాక్యుమెంటరీ రెండింటిలో తన స్వంత సాక్ష్యాలను నడిపించడానికి హక్కు కలిగి ఉండాలి. ఏదేమైనా , న్యాయమైన విచారణ ప్రక్రియ కోర్టులోని న్యాయ ప్రక్రియకు అనుగుణంగా ఉండవలసిన అవసరం లేదు , ఎందుకంటే కారణాల న్యాయపరమైన తీర్పులో అనేక సాంకేతిక నియమాలు మరియు సాక్ష్యాలు ఉంటాయి , ఇవి అనవసరమైనవి మరియు పాక్షిక–న్యాయ లేదా పరిపాలన విచారణలో ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ రూలు శాసనపరమైన అర్థంలో న్యాయమైన విచారణ ప్రక్రియకు అనుగుణంగా ఉండాల్సిన అవసరం లేదు.[.]
>
> (ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

65. అందువల్ల ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ , సాక్ష్యం సేకరించబడిన ఒక సంస్థ తప్పనిసరిగా ఉండాలి ( i) దానికి వ్యతిరేకంగా సాక్ష్యాలను వివరించడానికి అవకాశం కల్పించబడాలి. (ii) ప్రతిపాదిత చర్య గురించి తెలియజేయాలి, మరియు (iii) ప్రతిపాదిత చర్య ఎందుకు తీసుకోకూడదో సూచిచడానికి అనుమతించాలి. అందువల్ల, ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక తయారీ సమయంలో రుణగ్రహీత కేవలం పాల్గొనడం సహజ న్యాయంయొక్క అవసరాలను తీర్చదు. ఒక ఖాతాను మోసపూరితమైనదని వర్గీకరించే నిర్ణయంలో రుణదాత బ్యాంకులు వాస్తవాలకు మరియు చట్టానికి తగిన విధంగా అవగాహన కల్పించాల్సి ఉంటుంది. రుణదాత బ్యాంకులు కూడా వ్యక్తిగతంగా లేదా జె ఎల్ ఎఫ్ ద్వారా , రుణగ్రహీత రుణ ఒప్పందం యొక్క నిబంధనలు మరియు షరతులను ఉల్లంఘించచదో లేదోనని నిర్ణయించుకోవాలి మరియు అటువంటి నిర్ణయం ఆధారంగా రుణదాత బ్యాంకులు తగు విధంగా పరిష్కారాలను కోరవచ్చు. అందువల్ల , ఫోరెన్సిక్

ఆడిట్ నివేదికలో కనుగొన్న విషయాలను వివరించడానికి మరియు మోసాలపై మాస్టర్ డైరెక్షన్ ల కింద ఖాతా మోసపూరితమైనదని వర్గీకరించబడటానికి ముందు ప్రాతినిధ్యం వహించడానికి రుణగ్రహీతలకు తప్పనిసరిగా నోటీసు ఇవ్వాలని సహజ న్యాయసూత్రాల నిబంధనలు వెల్లడిస్తున్నాయి.

## డి.4.రాజ్యాంగ చెల్లుబాటుకు ఆక్షేపణ

66. బ్యాంకులకు మార్గదర్శనం చేయని మరియు హద్దులేని అధికారాలను మంజూరు చేయడానికి మోసాలపై మాస్టర్ డైరెక్షన్ లను ఏకపక్షంగాను మరియు రాజ్యాంగ విరుద్ధమైనవిగాను కొట్టివేయబడతాయని రుణగ్రహీతలు వాదించారు. ఈ వాదనను ఎదుర్కోవడానికి , ఆర్ బి ఐ మరియు రుణదాత బ్యాంకులు ఢిల్లీ క్లాత్ మిల్స్ అండ్ జనరల్ మిల్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా [(1983) 4 యస్ సి సి 166] కేసులో తీసుకున్న నిర్ణయంపై ఆధారపడ్డాయి. మోసాలపై మాస్టర్ డైరెక్షన్ లలోని నిబంధనలు ఎకపక్షంగా లేవని , ఎందుకంటే అవి సాధించాలని కోరుకునే లక్ష్యానికి సహేతుకమైన సంబంధాన్ని, కలిగి ఉన్నాయని వాదించారు. స్పష్టమైన వైరుధ్యం, ఏకపక్షత లేదా దురుద్దేశాలు ఉంటే తప్ప ఆర్థిక విధాన నిర్ణయంలో కోర్టులు జోక్యం చేసుకోకూడదని , మరియు వారి వివేకాన్ని భర్తీ చేయకూడదని వాదించారు.

67. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యాన్ని కాపాడటానికి అవసరమైన అన్నీ చర్యలు తీసుకునే హక్కు ఆర్.బి.ఐ.కి ఉంది. అందువల్ల మోసాలపై మాస్టర్ డైరెక్షన్ లు బ్యాంకులకోసం విధానాన్ని నిర్దేశిస్తాయి. రుణగ్రహీతలు రుణ ఒప్పందాలను ఉల్లంఘించినట్లయితే , చట్టాన్ని , అమలు జరిపే ఏజెన్సీలను సంప్రదించడం ద్వారా మరియు రుణగ్రహీతలను మరింత ప్రయత్నం చేయకుండా నిరోధించడం ద్వారా తగువిధమైన పరిష్కారాలను పొందవచ్చు. ఏదేమైనా ప్రక్రియ సమయంలో సహజ న్యాయ సూత్రాల నిబంధనలను వర్తింపజేయకపోతే , ఏ వ్యక్తికైనా తీవ్రమైన పౌర పర్యవసానాలను గురించి ఆలోచించి ఏ విధాన నిర్ణయం అయిన ఏకపక్షంగా ఉండడాన్ని సవాలు చేయడానికి సిద్ధంగా ఉంటుంది.

68. ఇ.పి.రాయప్ప వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు [(1974) 4 యస్ సి సి 3] కేసులో ఏకపక్ష రాష్ట్ర చర్య రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ను ఉల్లంఘించడమేనని ఈ కోర్టు అభిప్రాయపడింది. మళ్ళీ , మేనక గాంధీ (పైన పేర్కొనబడినది) కేసులో ఈ కోర్టు ఏకపక్ష సూత్రం ఆర్టికల్ 14లో వ్యాపించి ఉందని పునరుద్ఘాటించింది. ఆర్టికల్ 14 క్రింద రాజ్యాంగపరమైన బలహీనతలకోసం పరిపాలనాపరమైన చర్యను నాలుగు కారణాలపై పరీక్షించవచ్చు . (i) అసమంజసత లేదా అహేతుకత ; ( ii) చట్టవిరుద్ధత ; ( iii)

విధానపరమైన అనుచితత; స్టేట్ ఆఫ్ వర్సెస్ మెక్డొవెల్ (1996) 3 యస్ సి సి 709 ; ఓం కుమార్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2001) 2 యస్ సి సి 386 మరియు (iv) నిష్పత్తి అయితే, అటువంటి న్యాయ సమీక్ష యొక్క పరిధి నిర్ణయం తీసుకునే ప్రక్రియలో లోపాన్ని నిర్ధారించడానికి మాత్రమే పరిమితం చేయబడింది. అడ్మినిస్ట్రేటర్ చేసిన ఎంపిక ఖచ్చితత్వం కాదు. ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ , యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ వర్సెస్ ప్పి.సి.కక్కర్ (2003) 4 యస్ సి సి 364

69. చర్చిలో న్యాయబద్ధత అనేది ప్రాథమిక హక్కులను బలహీనపరచడానికి అనుతించే విధానాలు సముచితంగా, న్యాయంగా , మరియు సహేతుకంగా ఉండాలి. న్యాయం యొక్క సూత్రాలు సార్వత్రిక అనువర్తనీయత కలిగి ఉంటాయి. మరియు ఆర్టికల్ 14 ప్రకారం ఊహించిన విధానపరమైన యజమాన్యం యొక్క ముఖ్యమైన అంశంగా ఉన్నాయి. ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ యొక్క నియమం ఆర్టికల్ 14 లో ఉన్న హామీలో భాగంగా గుర్తించబడింది. తులసీరామ్ పటేల్ (పైన పేర్కొనబడినది) కేసులో ఈ కోర్టు రాజ్యాంగ ధర్మాసనం సహజ న్యాయసూత్రాలను ఉల్లంఘించడం ఆర్టికల్ 14ను ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. సహజ న్యాయాన్ని ఉల్లంఘించే ఏ రాష్ట్ర చర్య అయిన ఆర్టికల్ 14 ఉల్లంఘనను సూచిస్తుందని కోర్టు పేర్కొంది.

> “95. ఆర్టికల్ 14 యొక్క అంశమైన సమానత్వం భావనకు ఈ కోర్టు ఇచ్చిన కొత్త మరియు డైనమిక్ వివరణ కారణంగా సహజ న్యాయసూత్రాలు ఆ ఆర్టికల్ లో ఉన్న హామీలో భాగంగా గుర్తించబడ్డాయి. క్లుప్తంగా చెప్పాలంటే, న్యాయప్రయోగం /సిలోజేజమ్) ఈ విధంగా నడుస్తుంది. సహజ న్యాయ నియమాన్ని ఉల్లంఘీంచడం అనేది ఏకపక్షంగా ఉంటుంది. ఇది వివక్షకు సమానం. వివక్ష అనేది రాష్ట్ర చర్య ఫలిత ంగా ఉన్నట్లయితే, అది ఆర్టికల్ 14 యొక్క ఉల్లంఘన ; అందువల్ల, రాష్ట్ర చర్య ద్వారా సహజ న్యాయసూత్రాన్ని ఉల్లంఘించడం ఆర్టికల్ 14 యొక్క ఉల్లంఘన. అయితే ఆర్టికల్ 14 సహజ న్యాయసూత్రాల ఏకైక భాండాగారం కాదు. వాటిని ఉల్లంఘించే ఏ చట్టం లేదా రాష్ట్ర చర్య అయిన రద్దు చేయబడుతుందని హామీ ఇవ్వడం ఇది చేస్తుంది. అయితే , సహజ న్యాయ సూత్రాలు కేవలం శాసనం మరియు రాష్ట్ర చర్యలకు మాత్రమే కాకుండా ఆర్టికల్ 12లోని రాష్ట్ర నిర్వచనం పరిధిలోకి రాని ఏదైనా ట్రిబ్యునల్ , అధికారం లేదా వ్యక్తుల సంఘం , ఒక విషయాన్ని నిర్ణయించే బాధ్యతను కలిగి ఉన్న చోట కూడా వర్తిస్తాయి. అటువంటి సందర్భంలో, సహజ న్యాయ సూత్రాలు అటువంటి విషయాన్ని న్యాయంగా మరియు నిస్పక్షికంగా నిర్ణయించాలని కోరుతున్నాయి.
>
> (ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

70. కంటోన్మెంట్ బోర్డు వర్సెస్ తారామణి దేవి (1992 సప్లిమెంట్(2) యస్ సి సి 501) కేసులో కోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ యొక్క నిబంధన ఆర్టికల్ 14లో ఒక భాగమని పేర్కొంది. అదే విధంగా ఢిల్లీ ట్రాన్స్పోర్ట్ కార్పోరేషన్ వర్సెస్ డి.టి.సి మజ్దూర్ కాంగ్రెస్ [1991 సప్లిమెంట్ (1) యస్ సి సి 600] కేసులో ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ నియమం ఆర్టికల్ 14 లోని సమానత్వ నిబంధనను అమలు చేస్తుందని ఈ కోర్టు గమనించింది. అందువల్ల , ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ నియమాన్ని ఉల్లంఘించే ఏదైనా పరిపాలన చర్య ఏకపక్షం మరియు ఆర్టికల్ 14ను ఉల్లంఘించేదిగా ఉంటుంది.

71. గణనీయమైన పౌర పరిణామాలను కలిగించే పరిపాలన ప్రొసీడింగులను ఆర్టికల్ 14 యొక్క అవశ్యకతను తీర్చడానికి సహజ న్యాయసూత్రాల నిబంధనలకు అనుగుణంగా చదవాలి. సాధ్యమైన చోట , ఆర్టికల్ 14 కింద ఊహించిన సమానత్వం మరియు విచక్షణ లేని సూత్రాలకు అనుగుణంగా ఉండేలా ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ నియమాన్ని చట్టబద్ధమైన నియమంగా చదవాలి , మోసాలపై మాస్టర్ డైరెక్షన్ లు రుణగ్రహీతలకు స్పష్టంగా హామీ ఇవ్వవు. రుణగ్రహీత ఖాతాను మోసపూరితంగా వర్గీకరించే ముందు వినబడే అవకాశం. ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ తప్పనిసరిగా మోసాలపై మాస్టర్ డైరెక్షన్ ల నిబంధనలలో తప్పక చదవాలి.

72. ఓల్గా టెల్లిస్ వర్సెస్ బొంబాయి మునిసిపల్ కార్పోరేషన్ [(1985) 3 యస్.సి.సి.545) కేసులో బొంబాయి మునిసిపల్ కార్పోరేషన్ చట్టం , 1888లోని సెక్షన్ 314 యొక్క చెల్లుబాటును నిర్ధారించడానికి ఈ కోర్టు యొక్క రాజ్యాంగ ధర్మాసనాన్ని కోరారు. ఏదైనా వీధిలో లేదా దానిపై ఏర్పాటు చేయబడిన ఏదైనా వస్తువు, నిర్మాణం లేదా పరికరాన్ని నోటీసు లేకుండా తొలగించడానికి ఈ నిబంధన మునిసిపల్ కమీషనర్ కు వీలు కల్పిస్తుంది. ప్రధాన న్యాయమూర్తి వై.వి.చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరిస్తూ, పరిగణించబడిన విధానం న్యాయమైనదని మరియు సహేతుకమైనదిగా ఉండేలా వివాదాస్పద నిబంధనను తప్పనిసరిగా అర్థం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఇది ఇంకా నిర్ధారించబడింది.

> 44. [.] సెక్షన్ 314 అందించినది ఏమిటంటే , కమీషనర్ నోటీసు లేకుండా , ఆక్రమణను తొలగించడానికి కారణం కావచ్చు. కమీషనర్ నోటీసు లేకుండా అక్రమణను తొలగించాలని ఇది ఆదేశించదు మరోరకంగా చెప్పాలంటే సెక్షన్ 314 నోటీసుతో లేదా నోటీసు లేకుండా ఆక్రమణను తొలగించే విచక్షణాధికారాన్ని కమీషనరుకు అందిస్తుంది. ప్రజా చట్టంయొక్క పనితీరుతో కూడిన విధానం న్యాయంగా మరియు సహేతుకంగా ఉండాలనే రాజ్యాంగ ఆదేశానికి అనుగుణంగా ఆ విచక్షణాధికారాన్ని సహేతుకమైన పద్ధతిలో అమలు చేయాలి.

మనం ఈ వివరణకు అనుకూలంగా ఉండాలి. ఎందుకంటే ఇది చట్టంయొక్క ప్రామాణీకతను కొనసాగించడానికి సహాయపడుతుంది. ఆక్రమణను తొలగించే ముందు నోటీసు జారీ చేయకూడదనే ఆదేశాన్ని కలిగి ఉన్న సెక్షన్ 314 ను చదవడం చట్టాన్ని చెల్లనిదిగా చేస్తుంది.

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

73. యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ కల్నల్ జె. ఎన్. సింహా [(1970)2 యస్ సి సి 458] కేసులో సహజ న్యాయసూత్రాల నిబంధనలకు అనుగుణంగా ఉన్న చట్టబద్ధమైన నిబంధనను అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలని ఈ కోర్టులోని ద్విసభ్య ధర్మా సనం పేర్కొంది:

> 8.[.] చట్టబద్ధమైన నిబంధనను సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా చదవగలిగితే , న్యాయస్థానాలు ఆ ప్రకారం చేయాలి , ఎందుకంటే శాసన సభలు మరియు చట్టబద్ధమైన అధికారులు సహజ న్యాయ సూత్రాల నిబంధనలకు అనుగుణముగా పని చేయాలని భావించాలి. కానీ మరోవైపు చట్టబద్ధమైన నిబంధన ఏదైనా లేదా అన్ని సహజ న్యాయ సూత్రాల అన్వయాన్ని మినహాయించినట్లయితే, అపుడు న్యాయస్థానం శాసనసభ లేదా చట్టబద్ధమైన అధికారం యొక్క ఆదేశాన్ని విస్మరించదు మరియు సంబంధిత నిబంధనలో సహజ న్యాయ సూత్రాల నిబంధనలను చదవదు. ఒసగబడిన అదికారాన్ని సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా అమలు చేయాలా వద్దా అనేది అధికారం ఒసగబడిన చేయబడిన అధికారంయొక్క స్వభావం , అది ఒసగబడిన చేయబడిన ప్రయోజనం మరియు ఆ అధికారాన్ని ఉపయోగించడం యొక్క ప్రభావాన్ని అందించే నిబంధనయొక్క స్పష్టమైన పదాలపై ఆధారపడి ఉంటుంది.

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

74. సి.బి.గౌతమ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా [(1993)1 యస్.సి.సి.78] కేసులో ఆదాయపు పన్ను చట్టం, 1961లోని అధ్యాయం XX-C లోని సెక్షన్ 269-యు డి(1) ప్రకారం తప్పనిసరి కొనుగోలు చేయడానికి ముందు ఆస్తి కొనుగోలు చేయాలనుకుంటున్న మరియు విక్రయించేవారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలా అనేది ఈ కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందున్న ప్రశ్న. రాజ్యాంగ ధర్మాసనం తరపున ప్రధాన న్యాయమూర్తి ఏం.హెచ్. కనియా మాట్లాడుతూ , ఒక నిబంధన యొక్క చెల్లుబాటు విచారణకు అవకాశం లేకపోవడంతో తీవ్రమైన సవాలుకు తెర తీస్తుందని , కోర్టులు అటువంటి అవసరాన్ని నిబంధనలో చదివి వినిపించాయని పేర్కొన్నారు. సి.బి.గౌతమ్ (పైన పేర్కొనబడినది) కేసులో , ఈ కోర్టు సహజ న్యాయసూత్రాలను ఏకపక్ష వైపరీత్యం నుండి రక్షించడానికి XX-C అధ్యాయంలోని నిబంధనలను చదివింది. రాజ్యాంగ ధర్మాసనం ఈ కింది విధంగా పేర్కొంది.

30. [.] మళ్ళీ , కారణం చూపించడానికి నోటీసు ఇవ్వడం లేదా కారణం చూపించడానికి సహేతుకమైన అవకాశం ఇవ్వడం మినహా XX-C అధ్యాయంలో స్పష్టమైన నిబంధన ఏది లేదు లేదా అటువంటి అంతరార్థానికి దారితీసేది XX-C అధ్యాయంలో ఏమీ లేదు. సహజ న్యాయ సూత్రాల నిబంధనలను పాటించడం అనేది చర్యలో న్యాయమైన ఆట యొక్క ఆచరణాత్మక అవసరం. అందువల్ల, మా దృష్టిలో, సెక్షన్ 269-యుడి ప్రకారం తగు విధమైన అధికారం ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు కోసం ఆర్డర్ ఇవ్వడానికి ముందు కారణం చూపించడానికి అవకాశం ఇవ్వాల్సిన అవసరాన్ని చాప్టర్ XX-సి లోని నిబంధనలలో చదవాలి. సెక్షన్ 269-యుడి భాషలో లేదా పైన పేర్కొన్న అధ్యాయంలో అటువంటి అవకాశాన్ని నిరాకరించే ఇతర నిబంధన ఏదీ లేదు. అంతేకాకుండా , అటువంటి అవసరాన్ని పైన పేర్కొన్న అధ్యాయంలోని నిబంధనలలో చదవకపోతే, సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా లేని కారణంగా ఆర్టికల్ 14 లోని నిబంధనలను ఉల్లంఘించినందుకు వారు తీవ్రంగా సవాలు చేయడానికి సిద్ధంగా ఉంటారు. సెక్షన్ 269-యుడి కింద కొనుగోలు కోసం ఆర్డర్ చేసినపుడు కారణాలను వ్రాతపూర్వకంగా తప్పనిసరిగా నమోదు చేయబడాలన్న నిబంధన అటువంటి ఆర్డర్ చేయడానికి ముందు వినడానికి సహేతుకమైన అవకాశం అవసరమయ్యే నిబంధనకు ప్రత్యామ్నాయం కాదు.

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

75. సహారా ఇండియా (సంస్థ) లో , లక్నో వర్సెస్ కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ ట్యాక్స్ సెంట్రల్-1 [(2008) 14 యస్ సి సి 151] కేసులో పన్ను మధింపుదారుల ఖాతాల ప్రత్యేక ఆడిట్ కోసం ఆదాయపు పన్ను చట్టం , 1961 లోని సెక్షన్ 142 (2-ఏ) కింద ఏదైనా ఆదేశాలు జారీ చేయడానికి ముందు పన్ను చెల్లించే వ్యక్తికి చెప్పుకునే అవకాశం ఇవ్వాలా వద్దా అని నిర్ణయించడానికి ఈ కోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనాన్ని కోరారు. ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 142(2-ఏ) కింద అధికారాన్ని వినియోగించుకోవడం అనేది అస్సెస్సీకి తీవ్రమైన సివిల్ పరిణామాలకు దారి తీస్తుంది కాబట్టి , సహజ న్యాయసూత్రాలను పాటించాల్సిన అవసరాన్ని ఈ నిబంధనలో చదవాలని ఈ కోర్టు అభిప్రాయపడింది.

76. కేసర్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ వర్సెస్ ఉత్తరప్రదేశ్ స్టేట్ [(2011) 13 యస్ సి సి 733] కేసులో ఉత్తరప్రదేశ్ ఎక్సైజ్ మాన్యుయల్ లోని రూల్ 633(7) యొక్క చెల్లుబాటును సవాలును కోర్టు పరిశీలించింది, ఇది స్పష్టమైన షోకాజ్ నోటీసును జారీ చేయకుండా బాండ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు జరిమానా విధించడాన్ని అనుమతించింది. ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం తరపున డి.కె.జైన్ జె. తీర్పునిస్తూ , రూల్ 633 (7) కింద ఉత్తర్వు ఇచ్చే ముందు షోకాజ్ నోటీసు జారీ చేయాలని మరియు విచారణకు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను ఉల్లంఘించినందుకు సవాలు చేయడానికి ఈ అవకాశం ఉందని పేర్కొటూ , అందులో కారణం

చూపించడానికి అవకాశంయొక్క అవశ్యకతను చదవకపోతే తప్పు అని కోర్టు అభిప్రాయపడింది. ఇంకా కోర్టు ఈ కింది విధంగా పేర్కొంది:

> 30. సహజ న్యాయసూత్రాలను వర్తింపజేయడానికి సంబంధించి పైన పేర్కొన్న చట్టపరమైన సూత్రాల ఆధారంగా పేరా 16 లో రూపొందించబడిన సమస్యను పరిగణనలోకి తీసుకున్న తరువాత, ఎక్సైజ్ మాన్యువల్ లోని రూల్ 633 లోని సబ్-రూల్ (7) కింద ఆదేశాల యొక్క స్వభావం, పరిధి మరియు పరిణామాలను దృష్టిలో ఉంచుకుని , షోకాజ్ నోటీసు జారీ చేయాలని మరియు సంబంధిత వ్యక్తికి విచారణ అవకాశాన్ని కల్పించాలని సహజ న్యాయసూత్రాలు వెల్లడిస్తున్నాయని మేము అభిప్రాయపడుతున్నాము. [.]
>
> 32. అందువల్ల , మా దృష్టిలో , కారణం చూపించడానికి అవకాశంయొక్క అవసరాన్ని ఈ నిబంధనలో చదవకపోతే , దాని కింద ఒక చర్య భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ను ఉల్లంఘించేదిగా సవాలు చేయడానికి సిద్ధంగా ఉంటుంది. ఈ నిబంధన కింద సమర్ధ అధికారికి ఒసగబడిన అధికారం ఏకపక్షంగా ఉంటుంది.
>
> (ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

77. మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలో నిర్దేశించిన విధానానికి అనుగుణంగా రుణగ్రహీత ఖాతాను మోసపూరితమని వర్గీకరించడం రుణగ్రహీతకు గణనీయమైన సివిల్ పరిణామాలను కలిగిస్తుందని మునుపటి పేరాల్లో స్పష్టం చేయబడింది. మోసాలపై మాస్టర్ డైరెక్షన్ లు రుణగ్రహీత ఖాతాను మోసపూరితమని వర్గీకరించే ముందు స్పష్టంగా వినిపించే అవకాశాన్ని అందించనందున ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ యొక్క నియమాన్ని ఏకపక్ష వైపరీత్యం నుండి రక్షించడానికి పేర్కొన్న ఆదేశాలలోని నిబంధనలను చదవాలి.

78. ముగించే ముందు రుణగ్రహీతల వాదనను కూడా పరిష్కరించాలకుంటున్నాము. హేతుబద్ధమైన ఆర్డర్ ను ఆమోదించాల్సిన అవసరాన్ని మోసాలపై మాస్టర్ డైరెక్షన్ లలో తప్పక చదవాలి. రుణగ్రహీతలు జా డేవలపర్స్ (పైన పేర్కొనబడినది) కేసుపై కూడా ఆధారపడ్డారు , అక్కడ రుణగ్రహీతను 'ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుగా ప్రకటించే సమీక్ష కమిటీ తుదినిర్ణయం తప్పనిసరిగా సహేతుకమైన ఉత్తర్వు ద్వారా తీసుకోవాలి. రుణగ్రహీతల ఈ వాదనతో మేము ఏకీభవిస్తున్నాము. ఎందుకంటే: ( i) బాధిత పక్షంయొక్క ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రతికూల ఉత్తర్వును జారీ చేయడానికి అధికారాన్ని ఒప్పించిన కారణాలు విపరీతమైనవి లేదా వికృతమైనవి అని నిరూపించడానికి ఒక సహేతుకమైన ఉత్తర్వు బాధిత పక్షాన్ని అనుమతిస్తుంది; మరియు (ii) కారణాలను నమోదు చేయవలసిన బాధ్యత అధికారాల ఏకపక్ష

వినియోగంపై తనిఖీగా పనిచేస్తుంది [క్రాంతి అసోసియేట్స్ (ప్రైవేట్) లిమిటెడ్ వర్సెస్ మసూద్ అహ్మద్ ఖాన్ (2010) 9 యస్ సి సి 496] నమోదు చేయవలసిన కారణాలను కోర్టు తీర్పువలె అదే సమానమైన ఉన్నతస్థానంపై ఉంచాల్సిన అవసరం లేదు. కారణాలు క్లుప్తంగా ఉండవచ్చు, కానీ మనఃపూర్వకంగా తగిన సముచిత అన్వయాన్ని సూచించడం ద్వారా న్యాయంగా ఉండాలి.

79. పైన పేర్కొన్న చట్టపరమైన స్థితి దృష్ట్యా , ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ మోసంపై మాస్టర్ డైరెక్షన్ లలోని నియమాన్ని క్లాజులు 8.9.4 మరియు 8.9.5 లలో చదవాలని మేము భావిస్తున్నాము. సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా , రుణదాత బ్యాంకులు ఆడిట్ నివేదికల కాపీని అంధించడం ద్వారా రుణగ్రహీతకు అవకాశాన్ని అంధించాలి మరియు ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించే ముందు ప్రాతినిధ్యాన్ని సమర్పించడానికి రుణ గ్రహీతకు సహేతుకమైన ఉత్తరువులు జారీ చేయాలి. వాస్తవాలను పరిశీలిస్తే, రుణదాత బ్యాంకులు రుణగ్రహీతల ఖాతాలను మోసపూరితమైనదిగా వర్గీకరించే ముందు వారి వాదనలు వినే అవకాశాన్ని కల్పించదు. అందువల్ల , రుణగ్రహీత ఖాతాను మోసపూరితమైనవిగా వర్గీకరించాలనే వివాదాస్పద నిర్ణయం ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ నియమాన్ని పాటించడంలో వైఫల్యం చెందింది. ప్రస్తుత అప్పీళ్ల బ్యాచ్లో ప్రస్తుతానికి రుణగ్రహీతలపై ఎటువంటి సత్వర చర్యలు తీసుకోకుండా రుణదాత బ్యాంకులను నిలుపుదల చేస్తూ ఈ కోర్టు తాత్కాలిక మధ్యంతర ఉత్తర్వు జారీ చేసింది. పైన పేర్కొన్న వాదనకు అనుగుణంగా, రుణగ్రహీత ఖాతాలను మోసపూరితమైనవిగా వర్గీరించడానికి రుణదాత బ్యాంకులు తీసుకున్న నిర్ణయం సహజ న్యాయ సూత్రాల నిబంధనలను ఉల్లంఘించడం కిందే వస్తుందని మేము భావిస్తున్నాము. ఈ నిర్ణయానికి అనుగుణంగా తాజా చర్యలు తీసుకునే స్వేచ్ఛ బ్యాంకులకు ఉంటుంది.

80. చివరగా , మోసాలపై మాస్టర్ డైరెక్షన్లు స్పష్టంగా ఏకపక్షంగా ఉన్నాయని రుణగ్రహీతలు వాదించారు, ఎందుకంటే వారు తృతీయ పక్షాలకు వినికిడి అవకాశాన్ని నిర్దేశించారు ; అదే సమయంలో గణనీయమైన సివిల్ పరిణామాలను ఎదుర్కొంటున్న రుణగ్రహీతలకు దానిని తిరస్కరించారు. క్లాజ్ 8.12.5 ప్రకారం మోసాలపై మాస్టర్ డైరెక్షన్లలో బ్యాంకులు తృతీయ పక్షాల ప్రమేయం గురించే సంతృప్తి చెందాలని మరియు వాటిని ఇండియన్ బ్యాంక్స్ ఎసోసియేషన్ కు నివేదించే ముందు వాటిని వినిపించే అవకాశం కల్పించాలి అని సూచిస్తుంది. రుణగ్రహీతలు మరియు తృతీయ పక్షాలు ఇతర ప్రాతిపదికన ఉన్నందున రుణగ్రహీతల ఈ వాదనను మేము అంగీకరించలేము ఎందుకంటే ( i) రుణగ్రహీతలు మోసాలకు ప్రధాన నేరస్తులు కాగా , తృతీయ పక్షాలు కేవలం సులభతరం చేసేవారు ; మరియు ( ii)

రుణగ్రహీతలు 8.12.1 మరియు 8.12.2 క్లాజుల కింద నిర్దేశించిన ముఖ్యమైన సివిల్ పరిణామాలను ఎదుర్కొంటారు. అయితే థర్డ్ పార్టీ సర్వీస్ ప్రొవైడర్లను కేవలం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ కు సూచించబడతారు, ఇది అటువంటి సర్వీస్ ప్రొవైడర్ల హెచ్చరిక జాబితాను నిర్వహిస్తుంది. అయితే , ఈ అభిప్రాయం మునుపటి పేరాల్లోని చర్చను దృష్టిలో ఉంచుకుని మా తీర్మానాలను ప్రభావితం చేయకూడదు.

### ఇ. నిర్ణయం

81. నిర్ణయాలు ఈ కింద పేర్కొనబడ్డాయి:

i. ప్రథమ సమాచార నివేదిక నమోదు చేయడానికి ముందు వినడానికి అవకాశం అవసరం లేదు.

ii. ఒక ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించడం వల్ల నేరాన్ని దర్యాప్తు సంస్థలకు నివేదించడమే కాకుండా, రుణగ్రహీతలపై ఇతర శిక్షాత్మక మరియు సివిల్ పరిణామాలను కూడ కలిగి ఉంటాయి.

iii. క్లాజ్ 8.12.1 కింద రుణగ్రహీతలకు సంస్థాగత ఆర్థిక సహాయం అందకుండా నిరోధించడం మోసా లపై మాస్టర్ డైరెక్షన్లలోని క్లాజ్ 8.12.1 ప్రకారం రుణ గ్రహీతకు సంస్థాగత ఆర్థిక సహాయం అందకుండా నిషేదించడం తీవ్రమైన సివిల్ పరిణామాలకు దారితీస్తుంది;

iv. మోసాలపై ప్రధాన దేశాలలోని క్లాజ్ 8.12.1 కింద అటువంటి నిషేదించబడిన రుణగ్రహీతలను నమ్మదగని మరియు బ్యాంకుల ద్వారా రుణానికి అనర్హులు అయినందుకు వారిని బ్లాక్ లిస్ట్ చేయడంతో సమానం. ఒక వ్యక్తిని బ్లాక్ లిస్ట్ చేయడానికి ముందు విచారణకు అవకాశం కల్పించాల్సి ఉంటుందని ఈ కోర్టు స్థిరంగా పేర్కొంది.

v. మోసాలపై మాస్టర్ డైరెక్షన్ ల కింద ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ యొక్క వినియోగం పరోక్షంగా మినహాయించలేము. మోసాలపై మాస్టర్ డైరెక్షన్ ల కింద పరిగణించబడిన కాలపరిమితి అలాగే అనుసరించిన విధానం యొక్క స్వభావం దృష్ట్యా ఇది సహేతుకమైనది. రుణదాతల ఖాతాను మోసపూరితం అని వర్గీకరించే ముందు రుణగ్రహీతలకు వినిపించే అవకాశాన్ని అందించడానికి ఋణదాత బ్యాంకులకు ఆచరణీయమైనది;

vi. సహజ న్యాయసూత్రాల నిబంధనలు రుణగ్రహీతలకు తప్పనిసరిగా నోటీసు

ఇవ్వాలని సూచిస్తున్నాయి, ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక యొక్క సారాంశాన్ని వివరించడానికి అవకాశం ఇవ్వాలి మరియు మోసా లపై మాస్టర్ డైరెక్షన్ ల కింద వారి ఖాతాను మోసపూరితం అని వర్గీకరించే ముందు బ్యాంకులు/జె ఎల్ ఎఫ్ ద్వారా ప్రాతినిధ్యం వహించడానికి అనుమతించబడాలి. అదనంగా, రుణగ్రహీత ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించే నిర్ణయం తప్పనిసరిగా సహేతుకమైన ఉత్తర్వు ద్వారా చేయబడాలి మరియు

vii. మోసా లపై మాస్టర్ డైరెక్షన్లు రుణగ్రహీతల ఖాతాను మోసపూరితమని వర్గీకరించే ముందు స్పష్టంగా వినిపించే అవకాశాన్ని వారికి సమకూర్చదు కాబట్టి వారిని రక్షించడానికి ఆడి ఆల్టేరమ్ పార్టెమ్ ఆదేశాల నిబంధనల నుండి చదవాలి.

82. ఫలితంగా , తెలంగాణ హైకోర్టు లోని ద్విసభ్య ధర్మాసనం 10-12-2020 తేదీన వెలువరించిన తీర్పు ఆమోదించబడింది. తెలంగాణ హైకోర్టు 22-12-2021 మరియు 31-12-2021 తేదీలలో వెలువరించిన తీర్పులు మరియు గుజరాత్ హైకోర్టు 23-12-2022 తేదీన వెలువరించిన తీర్పు తదనుగుణంగా పక్కన పెట్టబడ్డాయి. సివిల్ అప్పీళ్లు పరిష్కరించబడ్డాయి. రిట్ పిటిషన్ (సి) నంబరు 138/2022 కూడా పైన పేర్కొన్న విధంగా పరిష్కరించబడింది. ఖర్చుల ఉత్తర్వులు లేవు.

83. వివిధ దరఖాస్తులు ఏమైనా మిగిలివుంటే వాటిని ముగించడమైనది

[డాక్టర్ ధనంజయ వై.చంద్రచూడ్]
భారత ప్రధాన న్యాయమూర్తి

[హిమా కోహ్లీ] న్యాయమూర్తి

న్యూ ఢిల్లీ
మార్చ్ 27, 2023.

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన పై తీర్పు అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది.